ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

మంగళవారం 07, మార్చి 2023 16 పేజీలు


## శ్రీరక్ష హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సీపీఆర్‌పై అవగాహన

అంబులెన్స్ వచ్చే లోపు ఏం చేయాలనే అవగాహన ఎంతో ముఖ్యం

శ్రీరక్ష ఆస్పత్రి ఎండీ, ప్రముఖ వైద్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు

9లో...







# త్వరలో సమగ్ర.. భూ సంస్కరణలు

**అశ్వారావుపేట-ప్రభాతవార్త :** వ్యవసాయ-వ్యవసాయేతర భూయాజమాన్య హక్కుల నిర్ధారణ..ఒకే విధానంలో గుర్తింపు కార్డుల జారీ., వంటి ప్రధాన అంశాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశ ప్రజలకు సమకూర్చేందుకు., కేంద్ర ప్రభుత్వం సమగ్ర భూప్రక్షాళన చేపట్టబోతున్నది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక, 24.01.1971 తేదీన తొలిసంస్కరణలు అమల్లోకి వచ్చి., అవే ఇప్పటిదాకా ముక్కుతూ మూల్గుతూ సాగుతున్నాయి. ఐతే మారిన కాలమాన పరిస్థితులకనుగుణంగా, అవసరాలూ పెరుగుతున్నాయి. తదనుగుణంగా పాలనా విధానాలు కూడా మార్చుకోవాలి ఇదే ఉద్దేశ్యంతో దేశ వ్యాప్తంగా ఒకే విధానంలో "భూవిధానాలను" అమల్లోకి తెచ్చేందుకు నరేంద్ర మోది సర్కార్ వేగంగా అడుగులు వేస్తున్నది. 2024 డిశెంబర్ చివరికల్లా ఈ లక్ష్యం సాకార మయ్యేలా ప్రయత్నిస్తున్నారు. ఇందులోని ప్రధాన అంశాలేమిటో చర్చిద్దాం.

2లో...

జాతీయ స్థాయిలో విస్తృత ఏర్పాట్లు

7 లక్షల గ్రామాల్లో డిజిటల్ రికార్డులు

అడ్డగోలు ల్యాండ్‌కన్వర్షన్లు ఇకపై చెల్లవు

2024 డిశెంబర్ కల్లా దేశమంతా ఒకే హక్కు విధానం

సర్వే ద్వారా అనుభవదారుల గుర్తింపు

# అర్హులకు నై.. అనర్హులకు సై

'డబుల్' దోపిడీకి తెరలేపిన కౌన్సిలర్లు

తమ్ముడికి ప్రాధాన్యత కల్పించిన కౌన్సిలర్

19వ వార్డులో అనర్హులను జాబితాలో చేర్చిన వైనం

డబుల్‌బెడ్‌రూం సర్వేపై పలు అనుమానాలు

అన్ని వార్డుల్లోనూ ఇదే తంతు

రీ సర్వే చేయాలని గ్రీవెన్స్‌లో బాధితులు, అఖిలపక్షం వినతులు

అందుబాటులో లేని తహసీల్దార్

**కొత్తగూడెం మున్సిపాలిటీ, ప్రభాతవార్త:** డబుల్‌బెడ్‌రూం ఇళ్లను కౌన్సిలర్లు అమ్మేసుకుంటున్న వైనం కొత్తగూడెం మున్సిపాలిటీలో చోటు చేసుకుంటోంది. డబుల్‌బెడ్‌రూం ఇళ్లను మార్కెట్‌లో అమ్మే వస్తువుల్లా మార్చేసి బేరసారాలు కుదుర్చుకొని తమ పర్సంటేజ్ చూసుకొని మరీ అనర్హుల పేర్లను జాబితాలో చేర్చి దర్జాగా అమ్మేసుకుంటున్నారు. పేదలకు చేరాల్సిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లు పెద్దల పాలైపోయింది. కనీసం ఉండటానికి ఇల్లు కూడా లేని కడు పేదరికంలో కాలం వెళ్లదీస్తున్న వారికి

2లో..



## ఆరోగ్య మహిళా కేంద్రాలతో ఎంతో ఉపయోగం

16లో...

- జిల్లాలో ఎర్రగుంట, పర్ణశాల, పెనగడప, ఎంపీ బంజర, కొమరారం పీహెచ్‌సీల్లో ఏర్పాటు
- టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్





## రేషన్ షాపులను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ విపి గౌతమ్

16లో...





## సమాజంలో ఆడ, మగ ఇద్దరూ సమానమే

16లో...

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాసరావు

# త్వరలో సమగ్ర భూసంస్కరణలు

**(మొదటి పేజీ తరువాయి..)**

**ప్రతీ కమతానికీ డిజిటలైజేషన్ :**

ప్రస్తుతం అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం మన దేశంలో 215.6 మిలియన్ ఎకరాల సాగు భూమి ద్వారా 14.5కోట్ల రైతు కుటుంబాలు జీవిస్తున్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పలు కారణాల చేత రికార్డుల్లోకి రాని భూవిస్తీర్ణాన్ని కూడా సర్వేద్వారా గుర్తించి కలుపుకుంటే మరో 4శాతం దాకా ఈ సంఖ్య పెరుగుతుందనే అంచనాలున్నాయి. ఐతే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రెవెన్యూ విధానం అమలవుతున్నందున అవస్థలు, మరీ ముఖ్యంగా "డీడ్ రిజిస్ట్రేషన్ వల్ల ఇబ్బందులు-వాటి స్థానే టైటిల్ కోసం" సర్కార్ చేస్తున్న కసరత్తు వంటి ప్రధాన అంశాల నేపథ్యంలో ఇప్పుడు సమగ్ర భూసంస్కరణలకు బాటలు పడుతున్నాయి. దీన్లో భాగంగా ప్రతీ అంగుళం భూమినీ సర్వేఆఫ్ ఇండియా వారి సహకారంతో సర్వే చేసి..,ముందుగా వ్యవసాయ భూముల హద్దులను పక్కాగా డిజిటలైజ్ చేస్తారు. తద్వారా ప్రతీ కమతానికీ "యుఎల్‌పిఎ" నెంబరని ఎవరికివారికి వ్యక్తిగతంగా కేటాయిస్తారు. ఎలాంటి వివాదాలకు తావులేకుండా సర్వే సమయంలోనే రైతులందరి భాగస్వామ్యంతో జీయో ట్యాగింగ్ సదుపాయం ఖరారు చేస్తారు. ప్రపంచంలో ఎక్కడుండి చూసుకున్నా హద్దులతో సహా వ్యవసాయ భూముల వివరాలు ఇట్టే తెలిసిపోతా యన్నమాట. ఇది అందుబాటులోకి వస్తే సర్వేల కోసం "ఎఫ్.ఎంబిలు-టీపెనలు-మాన్యువల్ సర్వేలు" ఇంక వీటితో పనేలేకుండా పోయి..,ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. ప్రతీ రైతుఖాతాకూ దేశవ్యాప్తంగా ఒకే ఐడి కేటాయించడం వల్ల..,ఆ రైతుకు అన్నివిధాలుగా లాభసాటిగా ఉంటుంది.

**"స్వమిత్వా" పథకం ద్వారా ప్రక్షాళణ :**

సర్వేఆఫ్ విలేజెస్ ఆబాదీ అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రూవైజ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియా..ఇదే "స్వమిత్వా" పథకమన్నమాట. భారత ప్రభుత్వం ఇప్పటికే దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో పైలెట్ ప్రాజెక్టులుగా అమలు చేస్తున్నది. ఇందులో ప్రధాన అంశాలేమంటే..,తొలిదశలో డ్రోన్‌ల సాయంతో దేశమంతా వ్యవసాయ భూములను సర్వే నెంబర్ల వారీగా సర్వే చేసి, ప్రతీ సాగుకూ హద్దులను ఖరారు చేస్తారు. రికార్డుల్లోకి ఎక్కని కమతాలను కూడా ఇందులో గుర్తించి..,రెగ్యులర్ వారితో కలిపి మ్యాపులను తయారుచేసి ఆయా రాష్ట్రాలకు అందిస్తారు. తర్వాత "పార్సిల్ డిజిటిసెడ్" ప్రక్రియ ఉంటుంది. మ్యాపుల విచారణ-అభ్యంతరాల అనంతరం, ప్రతీ రైతుకూ వారి వ్యవసాయ భూముల పక్కా హద్దులు-విస్తీర్ణంతో కూడిన యూనిక్ ఐడి కార్డులను జారీ చేస్తారు. ఇలా మొత్తం 8 దశలతో కూడిన విధానం ఇందులో ఉంటుంది. గృహాలు-నివేశన స్థలాలకు కూడా ఈ సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. వీటికి కూడా యూనిక్ కార్డులు జారీ అవుతాయి.

**త్వరలో "టైటిల్ గ్యారంటీ" విధానం :**

మనం ఇదివరకే ఈ విషయాన్ని చెప్పుకున్నాం. ఇప్పటిదాకా దేశంలో దస్తావేజు రిజిస్ట్రేషన్ విధానం మాత్రమే అమలులో ఉండగా, దాని స్థానంలో కొత్తగా "టైటిల్ రిజిస్ట్రేషన్" తీసుకురాబోతున్నట్లు వెల్లడించాం కదా. ఇది కూడా తాజా సంస్కరణల్లో ఒక ముఖ్య అంశంగా ఉంటుంది. ఐతే ఒక హక్కుకి సంబంధించిన రికార్డుకి "టైటిల్‌గా" మార్పే సందర్భంలో మాత్రం జాగ్రత్తగా పరిశీలించుకోవాలి. ఒకసారి "టైటిల్ గా" రూపాంతరం చెందినట్లయితే..,అందులో ఒకవేళ ఏదైనా తప్పులుంటే మాత్రం కేవలం రెండేళ్ళలోపులోనే సరిచేసుకోవాలి. ఆ గడువు దాటితే అంతే సంగతులు. ఇంక అందులో ఎన్ని దోషాలున్నా భరించడం తప్ప చేయగలిగేదేంలేదు. అందువల్ల ప్రతీ ఒక్కరూ ఈ దశలో జాగ్రత్తగా ఉండాలి.

**అడ్డగోలు ల్యాండ్ కన్వర్షన్లు ఇకపై చెల్లవు :**

వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా కన్వర్ట్ చేసే విధానంలో కూడా ఆంక్షలు ఉండబోతున్నాయి. ఎవరు పడితే వారు ఎంత విస్తీర్ణమైతే అంత అగ్రికల్చర్‌టునాన్‌అగ్రికల్చర్ కన్వర్షన్లు పొందడం కుదరదు. దేశంలో ఉండే భూమి పరిమితం. అవసరాలు అనంతం. భవిష్యత్తులో ఆహార కొరతకు ఆస్కారం లేకుండా ఈవిషయంలో ఆంక్షలు విధిస్తున్నారు. ఇందుకుగాను ఈ సరికొత్త భూసంస్కరణల్లో పగడ్బందీ విధానాన్ని రూపొందించబోతున్నారు. ఒక రెవెన్యూ విలేజ్ పరిధిలోగల మొత్తం వ్యవసాయ భూమిలో కేవలం 2శాతాన్ని మాత్రమే నాన్‌అగ్రికల్చర్ కన్వర్షన్ చేయడానికి అనుమతిస్తారు. ఈపరిధిని మించి ఏ అధికారయినా ప్రవర్తిస్తే అందుకు వారిపై క్రిమినల్ కేసులు పెట్టేందుకు ప్రొవిజన్స్ ఇస్తున్నారు.

**వివాదాల పరిష్కారానికి ప్రత్యేక ట్రిబ్యునల్ :**

తాజా భూసంస్కరణల అమలు తరువాత కూడా ఇంకా ఏదైనా భూవివాదాలు ఉన్నా..,వాటి పరిష్కారానికి జిల్లా స్థాయిలో ఒక ప్రత్యేక శాశ్వత ట్రిబ్యునల్‌ని ఏర్పాటు చేయాలని ఇందులో ప్రతిపాదించారు. గ్రామ స్థాయిలో రైతుల సమన్వయాన్ని పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. ప్రతీ కమతానికీ సంబంధించిన మాన్యువల్ ప్రతినొకదాన్ని గ్రామ పంచాయతీల్లో భద్రపరచాలని కూడా నీతిఆయోగ్ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న ముసాయిదా అభిప్రాయపడింది. ఇప్పటికే పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర డ్రోన్ సర్వే జరుగుతున్నది. మన తెలంగాణాలో కూడా మొదలవుతుందని తెలుస్తున్నది. డ్రాఫ్ట్‌లో అనుకున్నట్లు ఇంత పెద్ద ప్రక్రియ వచ్చే ఏడాది డిసెంబర్ చివరికల్లా సాకారమవుతుందా లేక ఇంకా ఆలస్యమవుతుందా అనే అనుమానాలు కూడా లేకపోలేదు.

# అర్హులకు నై... అనర్హులకు సై..

**(మొదటి పేజీ తరువాయి..)**

చెందాల్సిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లు అనర్హుల సొంతమవుతున్నాయి. ధరఖాస్తులు చేసుకున్నది ఒకరైతే... జాబితాలో మరొకరి పేరు... అన్ని అర్హతలు ఉన్న వారు తమ పేర్లు వస్తాయని ఎదురుచూస్తుంటే గద్దల్లా వచ్చి సంపన్నులు తన్నుకుపోతున్నారు. రెండు పడక గదుల ఇండ్లు అంటే అందరికీ ఆశ కలిగిందేమో మరీ... రెండు బెడ్‌రూమ్‌లు, ఒక కిచెన్, ఒక హాల్, అటాచ్డ్ బాత్‌రూం... నీటి వసతి పుష్కలంగా ఉండటం, మంచి కమర్షియల్ లుక్‌తో డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఉండటంతో వాటిని వదిలిపెట్టేందుకు అనర్హుల మనసొప్పడం లేదనుకుంటా... అందుకే అక్షరాల ఒక లకారం చదివించుకొని మరి తమ పేర్లు డ్రాలో వచ్చేలా చేసుకున్నారు. ఏంటి... వీళ్లకి ఎలా వస్తాయి... ఇళ్లు... పేదలం మనం కదా.. మనకి రావాలి కదా... వాళ్లకు రెండు మూడు ఇళ్లుఉన్నాయి... కిరాయిలకు ఇచ్చుకొని జీవిస్తున్నారు...అయినా వీళ్లకేం తక్కువ... అసలు వారి పేర్లు ఎలా వస్తాయని పేదలు తమ వార్డు కౌన్సిలర్లను ప్రశ్నిస్తే చాలు... నోటికొచ్చిన బూతులు తిడుతూ... నువ్వు ఎవడ్రా నాకు చెప్పడానికి డ్రా లో ఎవరి పేరు వస్తే వారికే ఇళ్లు... మీకు లేవ్ అంటూ వెళ్లగొడుతున్నారు. దౌర్జన్యానికి పాల్పడుతున్నారు. అసలు వాస్తవం ఏంటంటే డబ్బులు ఇచ్చిన వారి పేర్లు కూడా రాకపోవడం మరింత దౌర్భాగ్యంగా అనిపిస్తోంది. శవాలపై చిల్లర ఏరుకొని బ్రతికే వారిలా కౌన్సిలర్ల తీరు ఉంటోందని బాధితులు ఆరోపిస్తున్నారు. అధికార పార్టీ నాయకులు, కౌన్సిలర్లు అధికారులకు ముడుపులు ఇచ్చి తమకు నచ్చిన వారి పేర్లను మాత్రమే డ్రాలో ఉంచి తక్కిన వారి పేర్లు అనర్హుల జాబితాలో చేర్చేశారంటూ ఆరోపణలు చేస్తున్నారు. సర్వే చేసిన సమయంలో తాము అన్ని విధాలుగా అర్హులని చెప్పిన అధికారులు డ్రా లో తమ పేర్లు ఎందుకు పెట్టలేదంటూ చెప్తున్నారు. 19వ వార్డులో మరీ దారుణం. ఏకంగా కౌన్సిలర్ తన సోదరుడికి ఇల్లు ఇచ్చేశాడంటే దానికన్నా ఇంకో దారుణం ఏమీ ఉండదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వెంటనే రీ సర్వే చేయాలంటూ బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

**- అర్హులకు నై... అనర్హులకు సై...**

పేదోడి నోటికాడికి వచ్చిన కూడును లాక్కోవడానికి కాకులు, గద్దల్లా నాయకులు మారి మరింతగా దోచుకుంటున్నారు. ప్రభుత్వం ప్రతీ పేదవాడికి అందించాలని సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుంటే అవి వారి దరికి చేరేంత వరకు అర్హులకు కాదని అనర్హులకు చేరుతున్నాయి. అసలు పేదవాడికి సంక్షేమ పథకాలు రావాలంటే ఎంతోకొంత లంచం ఇవ్వడం తప్పదు. ఎందుకంటే ఉన్నతాధికారి మొదలుకొని కిందిస్థాయి సిబ్బంది, రాజకీయ నాయకులు ఇలా అందరూ పేదోడిని దోచుకొని బ్రతుకున్నారనే చెప్పాలి. కళ్యాణలక్ష్మీ పథకానికైనా, దళితబందుకైనా, రైతుబంధు రావాలన్నా... ఆఖరికి ఆసరా పింఛన్లు రావాలన్నా... డెత్ సర్టిఫికెట్ కావాలన్నా... ఇలా ఏది కావాలన్నా... పేదలకు ఏ పథకం వర్తించాలన్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు చేతివాటం ప్రదర్శిస్తుంటారు. అలానే ఇప్పుడు డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కేటాయింపులో కూడా జరుగుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 19వ వార్డులో ఏకంగా కౌన్సిలర్ తన తమ్ముడితో పాటు మరో ఐదుగురికి ఇళ్లు కేటాయించిన భాగోతం ఇప్పుడు బాహాటంగానే వినపడుతోంది. ఓ వార్డు కౌన్సిలర్ తన భర్తతో కలిసి బాధితురాలిని దుర్భాషలాడి తిట్టిన వాయిస్ రికార్డు కూడా బయటపడింది. ఓ కౌన్సిలర్ భర్త అయితే డైరెక్ట్‌గా లక్ష రూపాయలు ఇస్తే ఇల్లు ఇప్పిస్తానని బేరం కుదుర్చుకోవడం.. ఇలా వాయిస్ రికార్డులు బయటికి వచ్చినా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇవన్నీ సర్వే చేయించిన రెవెన్యూ అధికారులు అందుబాటులో లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని ప్రజలు చెప్తున్నారు.

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**భూపాలపల్లి, మార్చి06, ప్రభాతవార్త**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం ఇల్లందు క్లబ్ హౌజ్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 28 ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను సైతం పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిపిఓ ఆశాలత, సీపీఓ సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కె.శశాంక**

**మహబూబాబాద్,మార్చి06,ప్రభాతవార్త:**

ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి హాల్లో మహిళా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లను అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఉదయం 9గంటలకు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గాల వారిగా మహిళా డాక్టర్లు పనిచేసే పిహెచ్‌సిలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఆరోజు మహిళా డాక్టర్లను సన్మానించుకోవడం జరుగుతుందన్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల ద్వారా మహిళలను సన్మానించుకోవడం జరుగుతుందన్నారు. ఐడిఓసిలో కార్యక్రమాన్ని నిర్వహించి మహిళా శానిటేషన్ సిబ్బందిని, అంటెడర్లను, మున్సిపాలిటి వర్కర్లను సన్మానించాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, డేవిడ్, జెడ్పీసీఈవో రమాదేవి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా క్రీడా పోటీలను ప్రారంభించిన కలెక్టర్

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మహిళా ఉద్యోగులకు జరిగిన క్రీడా పోటీలలో భాగంగా జెండా ఊపి ఆటల పోటీలను జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ప్రారంభించారు. అనంతరం మహిళా ఉద్యోగులు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్‌ను కలిసి సింధూరంతో బొట్టుపెట్టి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో క్యారం, చెస్, టెన్నికాయిల్, తాడులాగడం, రన్నింగ్, లెమన్ స్పూన్, రన్నింగ్, మొదలగు పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహిళా దినోత్సవ శుభాకాంక్షు తెలియజేస్తూ చాలా మంది మహిళా ఉద్యోగులు ఉత్సాహంతో పాల్గొనడం సంతోషించదగిన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి కొద్దిసేపు కుర్చీ పరుగు పోటీలో పాల్గొని ఆడారు. ఈ క్రీడా పోటీలలో అసోసియేషన్ ప్రెసిడెంట్ డిఆర్‌ఏవో, వైస్ ప్రెసిడెంట్ మాధవిలత, ఈడీ ఎస్‌సి కార్పొరేషన్ సెక్రటరీ వరలక్ష్మి, తదితర మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# పది, ఇంటర్ పరీక్షలనిర్వహణకోసం పకడ్బందీ ఏర్పాట్లు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

పదవ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణకోసం పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు, ప్రత్యేక అధికారుల నియామకం చేపట్టి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ సి.హెచ్.శివలింగయ్య తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రపుల్‌దేశాయ్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15నుంచి ఏప్రిల్ మూడవ తేదీ వరకు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు, మార్చి 16నుంచి ఏప్రిల్ 4వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్ష టైం టేబుల్ అని, ఒక్క నిముషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రానికి అనుమతించబడదని పరీక్షా కేంద్రంలోనికి మొబైల్ ఫోన్, వాచ్, క్యాలిక్యులేటర్ ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబడవని కేవలం హాల్‌టికెట్ మాత్రమే తీసుకవెళ్లాల్సిందిగా తెలిపారు. ఇంటర్ పరీక్షల కోసం జిల్లాలో 18సెంటర్లు ఏర్పాటు చేసినట్లు జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరంకలిపి 9363మంది విద్యార్థులు పరీక్ష లకు హాజరవుతున్నట్లు, పరీక్షా కేంద్రాలలో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, సీసీకెమెరాలు ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించాలని పరీక్షా జరిగే ప్రాంతాలలో 144సెక్షన్ విధించి జిరాక్స్ సెంటర్స్ మూసివేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ మూడవ తేదీనుంచి 13వ తేదీవరకు జిల్లాలో పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా 6759మంది రెగ్యులర్, ప్రైవేటు విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు, జిల్లాలో 42పరీక్షాకేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, పరీక్షల ఏర్పాట్లకోసం 42మంది చీఫ్‌సూపరింటెండెంట్‌లను 42మంది విద్యాశాఖ అధికారులతో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు పరీక్షా కేంద్రంలోనికి మొబైల్‌ఫోన్, వాచ్, క్యాలిక్యులేటర్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబడవని, కేవలం హాల్‌టికెట్ మాత్రమే తీసుకరావాల్సిందిగా పరీక్షాకేంద్రాలకు అరగంట ముందే విద్యార్థులు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. సమీక్ష సమావేశంలో డీఆఈవో బి.శ్రీనివాస్, డీఈవో కె.రాము, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డాక్టర్ సుధాకర్‌కు ఎం.పి. వెంకటరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

**ఖమ్మం, మార్చి 6 ప్రభాతవార్త**

కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్‌ను భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చంపుతానని బెదిరించడాన్ని ప్రజాస్వామ్య వాదులు తెలంగాణా ఉద్యమవాదులు ఖండించాల్సి ఒదిగా సోమవారం ఇక్కడ జరిగిన బిసి, ఎస్సీ,ఎస్టీ, మైనార్టి హక్కుల ఐక్యవేదిక సమావేశం పిలుపునిచ్చింది. ఐక్యవేదిక జిల్లా చైర్మన్ డాక్టర్ కె.వి.డాక్టర్ కృష్ణారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెంకటరెడ్డి బెదిరించడాన్ని తీవ్రంగా ఖండించింది. తెలంగాణా ఉద్యమంలో డాక్టర్ సుధాకర్‌పై పిడియాక్ట్ పెట్టినా ఆయన ఉద్యమ బాట విడలేదని, అటువంటి వ్యక్తిపై వెంకటరెడ్డి వ్యక్తిగత కక్షతో సుధాకర్‌ను, ఆయన కుమారుడ్ని చంపుతారని హెచ్చరించడాన్ని తీవ్రంగా ఖండించింది. 40 సంవత్సరాల పాటు తెలంగాణా ఉద్యమంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న ఏకైక వ్యక్తి సుధాకర్ అని అటువంటి వ్యక్తిపై



వెంకటరెడ్డి నోరు పారేసుకోవడాన్ని తెలంగాణా సమాజం గర్హిస్తుందన్నారు.ఆయన బెదిరింపులకు భయపడేదిలేదన్నారు.

అనేక అటుపోట్లుకు తట్టుకొని పేదలకు వైద్యం చేస్తున్న సుధాకర్ ఆసుపత్రిని కూల్చివేస్తామని వెంకటరెడ్డి హెచ్చరించడం అంటే పేదలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందడం ఇష్టం లేనట్లుగా ఉందన్నారు. వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలకు భయపడేదిలేదని, సుధాకర్‌పక్షాన తెలంగాణ యావత్ బిసి సమాజం నిలబడి అండగా ఉంటుందని తెలిపింది. డాక్టర్ సుధాకర్‌కు వెంకటరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని సమావేశం డిమాండ్ చేసింది. వెంకటరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పకపోతే తెలంగాణా సమాజం ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించింది. ప్రజాజీవనంలో వ్యక్తులు ఇటువంటి ధోరణిలో మాట్లాడితే సమాజం నుంచి ఛీత్కారాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని వెంకటరెడ్డికి గుర్తు చేసింది. డాక్టర్ సుధాకర్, ఆయన కుమారుడు సుహాస్‌కు తమ సంఘం అండగా ఉంటుందని తెలిపింది. ఈ సమావేశంలో డాక్టర్ కె.వి.తోపాటు కన్వీనర్ గుంతేటి వీరభద్రం, కో కన్వీనర్లు భాదావత్ భద్రునాయక్, షేక్ అబ్దుల్ రహమాన్, పెరుగు వెంకట రమణ, నజీమ, సంజీవరావుఉవ, షేక్ మస్తాన్, దొడ్డా శ్రీనివాస్‌రెడ్డి, దాసరి శ్రీను, అచల్, సోమరాజు, ఉపేంద్ర నాయక్, రమ్య, బాసటి హనుమంతరావు, పల్లపు సోమరాజ్, చంద్రశ్రీ, శంకర్, గాదరి బాబు,జింగిపల్లి రవి, చింతపల్లి వెంకటేశ్వర్లు నాగలక్ష్మి తదితరులుపాల్గొన్నారు.

# హెచ్‌ఎంపై శాఖాపరమైన విచారణకు ఆదేశించిన కలెక్టర్

## -ఎసిబిదాడి నేపధ్యంలో విచారణ-విచారణాధికారి పారదర్శకతపై భిన్నాభిప్రాయాలు

**మధిర,మార్చి6ప్రభాతవార్త**

ఇటీవలి మధిరలో జరిగిన అవినీతినిరోధకశాఖ దాడుల నేపధ్యంలో కాంట్రాక్టర్ నుండి లంచం తీసుకుంటూ పట్టుబడిన బాలికల ఉన్నతపాఠశాల హెచ్‌ఎం ఎం.శ్రీలతపై డిపార్ట్‌మెంటల్ విచారణకు కలెక్టర్ విపి.గౌతమ్ ఆదేశాలు జారీ చేసారు. ఆలస్యంగా తెలిసిన ఈవిషయానికి సంబందించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా అదనపు బాద్యతలు నిర్వహిస్తున్న జె.నాగేషుకు కలెక్టర్ ఈవిచారణ బాద్యతలను అప్పగించినట్లు తెలిసింది. కాగా ఈవ్యవహారంలో మన 'ఊరు-మనబడి' నిబంధనల మేరకు ఎస్‌ఎంసి ద్వారా నామినేట్‌చేయబడిన కాంట్రాక్ట్ వ్యవహారంలో లోతైన విచారణ చేయవలసిన ఆవశ్యకత ఉన్నదని, ఆమేరకు ఎస్‌ఎంసి-హెచ్‌ఎం ల మద్య ఉన్న,కొనసాగిన వ్యవహారాలు, పాఠశాలలో ఉన్న ఇతర ఉపాధ్యాయుల ప్రభావం తదితర అంశాలపై కూలంకషంగా విచారణ చేయాలని కలెక్టర్ ఆదేశించినట్లు తెలిసింది. కాగా విచారణ అధికారిగా నియమితులైన అధికారికి సంబందించి గతంలో ఆయన పై అవినీతి ఆరోపనలు ఉన్నాయని, ఇతను కూడా ఎసిబి వలలో చిక్కి ప్రస్తుతం కోర్టు పరిధిలో విచారణను ఎదుర్కొంటున్నారని తెలిసింది. పారదర్శకమైన శాఖాపరమైన విచారణకు సంబందించి చేపట్టనున్న ఈవ్యవహారంలో జిల్లా కలెక్టర్ మరో అధికారికి విచారణ బాద్యతలు అప్పగిస్తే బాగుంటుందన్న అభిప్రాయాలు వెల్లడవుతున్నాయి. నిజానికి నామినేటెడ్ వర్క్‌ల నిర్వహణకు సంబందించి ఎస్‌ఎంసి సహ బాద్యతలను, తీర్మానాలను నిర్వహించాల్సిన హెచ్‌ఎంలు అభివృద్ధి పనుల విషయంలో నిర్మాణరంగంలో అనుభవం ఉన్న ఎవరినో ఒకరిని ఎంచుకుని వారి ద్వారా పనులను చేయించుకోవడం పరిపాటి. ఈక్రమంలో ఆర్థికలావాదేవీల ప్రయోజనం లేకుండా ఎవరు ప్రత్యేకించి ఒకరికి పనులు అప్పగించే అవకాశం లేదనేది సుస్పష్టం. అయితే ఎస్‌ఎంసి ప్రమేయం లేకుండా ఏపని జరుగదనేది గుర్తించాల్సి ఉంది. దోషులెవరైనా శిక్షించబడాల్సిందే. అదే క్రమంలో ఒకనిర్ధోషికి శిక్షపడడం భారతశిక్షాస్మృతికి భిన్నం. ఈ ఏసిబిదాడి కేసులో కూడా పారదర్శకమైన శాఖాపరవిచారణ చేపట్టడం ద్వారా స్పష్టత లభిస్తుందన్న అభిప్రాయాలు ఉపాధ్యాయసంఘాల ప్రతినిధులు వెల్లడించడం గమనార్హం.

# కిష్టారం పీవో కార్యాలయాన్ని ప్రారంభించిన సింగరేణి జీయం

**సత్తుపల్లి, ప్రభాతవార్త :**

సత్తుపల్లి సమీపంలోని కిష్టారం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు ఆఫీసర్ నూతనంగా నిర్మించిన కార్యాలయాన్ని కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. కిష్టారం ఓసీలో పనిచేసిన ఉద్యోగుల సౌకర్యార్థం మైన్ యొక్క జీవితకాలం తక్కువ ఉన్నప్పటికి కొత్తభవనాలు, నిర్మాణాలు చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. కిష్టారం ఓసీలో ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన 20 లక్షల బొగ్గు ఉత్పత్తిని సాధించడంలో ముందంజలో ఉందని కిష్టారం ఓసీ యొక్క అధికారులను, ఉద్యోగస్తులను మరియు యూనియన్ ప్రతినిధులను జక్కం రమేష్ అభినందించారు. ముఖ్యంగా దుమ్ము నివారణ చర్యలు చేపట్టడంలోను, చుట్టు పక్క ప్రజల యొక్క కనీస అవసరాలు కంపెనీ చట్టప్రకారం చేయాల్సిన పనులు త్వరిత గతిన పూర్తిచేయాలని కిష్టారం ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్‌ను ఆదేశించారు. కిష్టారం ఓసీలో ఉద్యోగస్తుల సౌకర్యాలు చేపట్టిన సైకిల్ షెడ్, నూతన భవన



నిర్మాణాలు, టాయిలెట్స్ పనులను పూర్తిచేసినందుకు మేనేజ్‌మెంట్‌కు కొత్తగూడెం బొగ్గు గని కార్మిక సంఘం వైస్ ప్రెసిడెంట్ ఎం.డీ.రజాక్ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా క్యాంటిన్, షెడ్లు త్వరితపూర్తి చేయాలని, విశ్రాంత్ షెడ్‌ను, రిపేరు షెడ్‌ను త్వరగా చేపట్టాలని ఆయన కోరారు.

**-సైకిల్ షెడ్ ప్రారంభం**

కిష్టారం ఓపెన్ కాస్ట్‌లో ఉద్యోగస్తులు, కార్మికుల యొక్క సౌకర్యార్థం దాదాపు రూ.25లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన మోటారు సౌకిల్ షెడ్‌ను కొత్తగూడెం ఏరియా పర్సనల్ అడిషనల్ జనరల్ మేనేజర్ శ్యామియేల్ సుధాకర్ సోమవారం ప్రారంభించారు. ఉద్యోగస్తులు, కార్మికులు కోరిన విధంగా




యజమాన్యం సకాలంలో మోటర్ సైకిల్ షెడ్‌ను త్వరగా కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ చొరవతో త్వరగా పూర్తి చేసినందుకు బొగ్గుగని కార్మిక సంఘం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డీ.రజాక్ వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిష్టారం ప్రాజెక్టు అధికారి ఎం.ఈ. నర్సింహారావు, జేవీఆర్ ఓసీ ప్రాజెక్టు అధికారి ఎస్.వెంకటాచారి, ఏరియా ఇంజనీర్ రఘురాంరెడ్డి, ఏరియా సివిల్ ఇంజనీర్ సూర్యనారాయణ, ఏరియా ఎస్ఈ సివిల్ ఇంజనీర్ మదినబాషా, కిష్టారం మేనేజర్ ముకుపాటి వెంకటేశ్వర్లు, బొగ్గుగని కార్మిక సంఘం పిట్స్ సెక్రటరి మురళి కృష్ణ, వెల్ఫేర్ అధికారి సందీప్, అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

### వైభవంగా మండల హనుమాన్ చాలీసా పారాయణం

కామేపల్లి,: మండలం రామకృష్ణాపురం గ్రామంలో హనువాన్ భక్త మండలి కన్వీనర్ బైరోజు శ్రీనివాసచారి రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి వారి గృహమునందు మండల 41 సార్లు హనుమాన్ చాలీసా పారాయణంను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అవధూతేంద్ర భక్త మండలి కన్వీనర్ గొట్టుపర్తి శివాజీ, వేదపండితులు బుజ్జయ్య సారధ్యంలో భక్తులు భజన ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.దీంతో గ్రామంలో పండగ వాతావరణంతో పాటు ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో అవధూతేంద్ర భక్త మండలి, హనుమాన్ భక్త మండలి, సభ్యులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ఫీల్డ్‌అసిస్టెంట్ కార్యదర్శిల మధ్య ఘర్షణ

**మధిర,మార్చి6ప్రభాతవార్త**

పని ప్రదేశంలో నిర్ధేశించిన పనులను చేయించే క్రమంలో ఉపాధిహామీ ఫీల్డ్‌అసిస్టెంట్, గ్రామకార్యదర్శిల మధ్య తలెత్తిన విషయం వాగ్వాదంగా మారి ఘర్షణగా మారిన అంశం సోమవారం మండల పరిధిలోని మాటూరు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామంలో ఉపాధిహామీ పనులకు సంబందించి పంచాయితీ కార్యదర్శి వైవి.కృష్ణారెడ్డి పనులను చేపట్టవలసిన క్షేత్రంకు సంబందించి నిర్ధేశనం చేసాడు. అయితే సోమవారం పనులను ప్రారంభించే సందర్భంగా చెప్పిన చోట కాకుండా మరోప్రాంతంలో పనులు చేయిస్తుండడంపై ఫీల్డ్‌అసిస్టెంట్ శ్రీనివాస్‌ను కార్యదర్శి ప్రశ్నించాడు. దీంతో ఒకరిపై ఒకరు వ్యక్తిగత స్పర్ధలతో వాగ్వివాదం చేసుకున్నారు. ఈక్రమంలో ఆవేశానికి గురైన ఇరువురు ఒకరిపై ఒకరు శారీరకదాడికి దిగడంతో కూలీపనులకు వచ్చిన వారు వారిని వారించి విడిపించారు. ఈవిషయాన్ని ఆలస్యంగా తెలుసుకున్న ఎంపిడివో కె.విజయభాస్కర్‌రెడ్డి ఇరువురిని తన కార్యాలయానికి పిలిచి విచారణ చేపట్టారు. నిబంధనలను అనుసరిస్తూ చేపట్టవలసిన ఉపాధిపనులకు సంబందించి విధినిర్వహణలో ఇరువురు బాద్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉన్న క్రమంలో ఇలా జరగడంను తీవ్రంగా పరిగణించడం జరుగుతుందని ఎంపిడివో తెలిపారు. కాగా గ్రామపంచాయితీ కార్యదర్శుల సంఘం, ఫీల్డ్‌అసిస్టెంట్ల సంఘం కు చెందిన వారు ఈసమస్యను జఠిలం చేయకుండా సమన్వయం చేసేందుకు ప్రయత్నించడం చేస్తున్నట్లు సమాచారం.

### యవరైతు మృతి

**ముదిగొండ,మార్చి 6, ప్రభాతవార్త :**



మండలంలోని బాణాపురం గ్రామంలో పొలానికి నీళ్ళు పెట్టడానికి వెళ్ళిన యంగ్రతి కొండలరావు (30) యువరైతు ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంటి వద్ద కొండలరావు మృతి చెందటంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

### చెరువులో పడి వ్యక్తి మృతి

**ములకలపల్లి, మార్చి 6 ప్రభాతవార్త :**



మద్యం మత్తులో చేపలు పట్టేందుకు చెరువులోకి వెళ్లి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతిచెందిన సంఘటన మాధారంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మాధారం గ్రామానికి చెందిన వల్లవరపు వెంకటకృష్ణ(34) గత రెండు రోజులుగా మద్యం సేవిస్తూ గ్రామశివారులోని చేపల చెరువులో చేపలు పట్టేందుకు వెళుతున్నాడు. సోమవారం కూడా మద్యం ఫూటుగా సేవించి చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతిచెందాడు. వెంకటకృష్ణ ఇంకా ఇంటికి రావడంలేదని తన భార్య సౌజన్య తెలిసిన వారికి చెప్పి వెతికించగా చెరువు వద్ద మృతి చెందిపడి ఉండటంతో మంగపేట పీహెచ్‌సీకి తరలించారు. అక్కడ వైద్యుడు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు తెలపడంతో భార్య సౌజన్య ఫిర్యాదు మేరకు ఎస్సై సాయికిషోర్‌రెడ్డి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### గ్రామపంచాయతీకి ఫ్రీజర్‌బాక్స్ అందజేత

**వైరారూరల్, మార్చి06,ప్రభాతవార్త:**



గొల్లెనపాడు గ్రామంలో సోమవారం కాపా ద్వారకమనమ దశదిన కార్యనరకమం జరిగింది. ఈ సందర్భంగా ద్వారకమనమ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయానికి ఫ్రీజర్ బాక్స్‌ను అందజేశారు. వారి యొక్క నేత్రములను ఖమ్మం నేత్రనిధి వారికి డొనేట్ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఖమ్మం నేత్రనిధి కోఆర్డినేటర్ చిలకపాటి హనుమంతరావు, సరనపంచ్ మరియమ్మ, కిలారు లక్ష్మి, కార్యదర్శి శ్రీనివాస్, ఆర్‌టిపి మెంబర్ వల్లభనేని రామారావు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సదస్సు సోమవారం స్థానిక సీపీయం కార్యాలయంలో జరిగింది. ఐద్వా పట్టణ అధ్యక్షురాలు యు.జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఐద్వా జిల్లా కార్యదర్శి మండలపు జ్యోతి,లాయర్ సంక నర్స, సాహితీ స్రవంతి టౌన్ అధ్యక్షురాలు సోంపాక సీత మాట్లాడుతూ .. మహిళలు సామాజిక హక్కుల కోసం వివిధ రంగాల్లో భాగస్వామ్యం పెంచుకోవడం కోసం అంతర్జాతీయ మహిళ దినోత్సవం జరుపుకుంటామని, ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా మార్చి 8న ఇంటర్నేషనల్ ఉమెన్స్ డేగా జరుపుకుంటామని అన్నారు. రోజురోజుకు మహిళలపై యువతులపై అత్యాచారాలు, ర్యాగింగ్‌లు ఎక్కువైపోతున్నాయని అన్నారు. మహిళలు భయంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, మహిళా సంఘాలకు కళాశాలలో, స్కూల్‌లో ధైర్యం కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. యువతులు భయపడకుండా ముందుకు వెళ్ళాలని, ధైర్యంగా ఎదుర్కోవాలని, ఆత్మహత్యలు చేసుకోవడం సరైన పద్ధతి కాదని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఐద్వా కార్యదర్శి డీ.సీతాలక్ష్మి ,జిల్లా నాయకులు ఎన్.లీలావతి, బి.కుసుమ, జీ.జ్యోతి, ఎస్.రంగ, సీహెచ్.రమణ, మచ్చా రామ, పీఎన్ఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు యు.జే.గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మైనార్టీ గురుకులంలో ఖతం ఉల్ ఖురాన్ కార్యక్రమం



బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

స్థానిక తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల, బూర్గంపహాడ్ నందు ఖతం ఉల్ ఖురాన్ కార్యక్రమం, ఫేర్వెల్ సెలబ్రేషన్స్ జరిగాయని, ఖతం ఉల్ ఖురాన్ కార్యక్రమం ద్వారా మైనారిటీ విద్యార్థినిలు ఖురాన్ చదవడం, నమాజ్ చేయడం వంటి సాంప్రదాయాన్ని, సంస్కృతిని కాపాడే విధంగా విద్యార్థులను ప్రోత్సహించుటకు గాను ఏర్పాటు చేశామని, అంతే కాక 9వ తరగతి విద్యార్థినీలు, 10 తరగతి విద్యార్థులకు వీడ్కోలు తెలుపుటకు గాను ఫేర్వెల్ డే సెలబ్రేషన్స్ చేయడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థినిలు ఉపన్యాసాలు ఇవ్వటం సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. వారి యొక్క భవిష్యత్తు ఆశయాలను తోటి విద్యార్థులతో ఆనందోత్సాహాలతో పాలుపంచుకోవడం జరిగిందని, అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.వి.గీతాజ్యోతి అక్షరాన్ని ఆయుధంగా చేసుకుని నేటితరం బాలికలు అన్ని రంగాలలో ముందంజ వేయాలని, ప్రతి రంగంలో మహిళలు ముందుండాలని బాలికలను ఉద్దేశించి ఉపన్యసిస్తూ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆదివాసీ సంఘాల నుండి మా భూములకు రక్షణ కల్పించండి

**-పోలీసులను సైతం లెక్కచేయని ఆదివాసీలు**

**-కోర్టు నిబంధనలను సైతం లెక్కచేయని ఆదివాసీలు**

**-పాత్రికేయుల సమావేశంలో రైతులు**




భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భద్రాచలం ఏజెన్సీలో భూ ఆక్రమణలు రోజురోజుకు పెచ్చు మీరి పోతున్నాయి. ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలు, పట్టా భూములలో ఏదైనా కానీ కనిపిస్తే కొందరు ఆదివాసీలు గుడిసెలు వేస్తుండడంతో రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారు. పట్టా పాసు పుస్తకాలు ఉన్నవారు సైతం ఆ భూమి తమది అని నిరూపించుకోవడానికి కోర్టు మెట్లు ఎక్కాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇటువంటి సంఘటనతోనే హైకోర్టును ఆశ్రయించి తమ భూమిని తాము దక్కించుకున్న ఏ క్షణాన ఏమి జరుగుతుందోనని, తమకు ఆదివాసీల నుండి ప్రాణహాని ఉందని సోమవారం స్థానిక రెడ్డి సత్రంలో ముగ్గురు రైతులు విలేకరుల సమావేశం నిర్వహించి తమ గోడును వివరించారు. భద్రాచలం సర్వే నెంబర్ 50/2పిఈ లో రాసాల మధుబాబుకు 2 ఎకరాలు, సర్వే నెంబర్ 50/2పిఈ లో రాసాల కనకదుర్గకు రెండు ఎకరాలు, సర్వే నెంబర్ 50/2పాఈ/1లో కొరకాసు అన్నపూర్ణకు ఒక ఎకరం, సర్వే నెంబర్ 50/2పిఈ లో రాసాల రమాదేవికి ఒక ఎకరం పట్టా భూమి ఉంది. అయితే ఈ మధ్య కాలంలో కాళీ స్థలాలలో కొందరు ఆదివాసీలు గుడిసెలు వేసి ఆక్రమించుకోవడంలో భాగంగా పై సర్వే నంబర్లలో భూమిలో కూడా గుడిసెలు వేయడంతో పట్టాదారులు ఖంగుతిన్నారు. ఇది సివిల్ మేటర్ కావడంతో కోర్టు నుండి ఆదేశాలు ఉంటే కానీ మేము ఏమి చేయలేమని స్థానిక పోలీసులు తెలపడంతో, పై నలుగురు రైతులు హై కోర్టును ఆశ్రయించి వారి భూమిని వారికి అప్పగించాలసిందిగా తహసిల్దార్‌కు పోలీస్ ప్రొటెక్షన్ కల్పించవాల్సిందిగా పోలీస్‌లను కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో భద్రాచలం పోలీసులు కోర్టు ఆదేశాలు గౌరవిస్తూ రైతులు భూమిని వారికి అప్పచెప్పారు. ఈ సమయంలో ఆదివాసీలు పోలీసులను అడ్డుకోవడం కూడా జరిగిందని విలేఖరుల సమావేశంలో రైతులు పేర్కొన్నారు. ఆదివాసీలతో తమకు ప్రాణ హాని ఉందని, పోలీస్‌లు తమకు రక్షణ కల్పించాలని వారు కోరారు. పోలీస్‌లను సైతం ఆదివాసీలు లెక్క చేయడం లేదని, ప్రభుత్వ భూమి సర్వే నెంబర్‌లు మా భూమిగా పేర్కొంటూ ఆదివాసీలు గుడిసెల వేసి మా భూమిని ఆక్రమించుకోవాలని చూశారని వారు ఆరోపించారు. విలేకరుల సమావేశంలో రైతులు రాసాల మధుబాబు, రాసాల నాగేంద్రబాబు, రాసాల కనకదుర్గ, కొరకాసు అన్నపూర్ణ, రాసాల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎం.టెక్ విద్యార్థి కళ్యాణ్ మృతి బాధాకరం

**-మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన మచ్చా వెంకటేశ్వర్లు, యలమంచి రవికుమార్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రామారావుపేట గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ వర్సా చిన్నారావు కుమారుడు వర్సా కళ్యాణ్ అకాల మృతి అత్యంత భాధాకరమైన విషయమని సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు, డీసీసీబీ మాజీ ఛైర్మన్ యలమంచి రవికుమార్‌లు అన్నారు. రామారావుపేట గ్రామంలో కళ్యాణ్ మృతదేహాన్ని సోమవారం సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. హైదరాబాద్ జేఎన్‌టీయూలో ఎం.టెక్ ఫైనల్ ఈయర్ చదువుతూ కుటుంబసభ్యులను చూడడానికి స్వగ్రామం వచ్చి తండ్రితో పాటు పొలం పనులకు వెళ్ళి మృత్యువాత పడడం ఎంతో బాధాకరమైన విషయం అని వారు తెలిపారు. కుటుంబసభ్యులకు, బంధువులకు, మిత్రులకు కళ్యాణ్ మృతి తీరని లోటని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ నాయకులు కారం పుల్లయ్య, రామారావుపేట సర్పంచ్ సోయం పార్వతి, ఎంపీటీసీ యలమంచి వంశీకృష్ణ, గడ్డం స్వామి, సరియం కోటేశ్వరరావు, బొల్లి సూర్యచంద్రరావు, కొడాలి లోకేష్‌బాబు, మర్మం చంద్రయ్య, సరియం రాజమ్మ, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహింపబడే గోశాలకు విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే గోశాలకు నిర్వహణార్థం హైదరాబాద్‌కు చెందిన గోరిపర్తి శ్రీరామమూర్తి రూ.2లక్షల విరాళాన్ని దేవస్థాన సూపరింటెండెంట్ కత్తి శ్రీనివాస్, దేవస్థాన ఇన్స్‌పెక్టర్ కే.రామిరెడ్డిలకు అందజేశారు. సోమవారం శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన ఈయన ముందుగా స్వామి వారిని దర్శించుకుని అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## సాగు చేసుకుంటున్న భూమికి పట్టాలు ఇవ్వాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని పెద్దబండిరేవు, గోవిందాపురం గ్రామాలకు చెందిన రైతులు ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమికి పట్టాలు అందించాలని దుమ్ముగూడెం తహసిల్దార్ కే.చంద్రశేఖర్‌కు సోమవారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. దుమ్ముగూడెం మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు సోయం వీర్రాజు, కార్యదర్శి మర్మం చంద్రయ్య ఆధ్వర్యంలో రైతులు స్థానిక తహసిల్దార్‌ను ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. సుమారు 25 మంది రైతులు 40 సంవత్సరాలుగా భూమిని సాగుచేసుకుంటున్నారని, గత రెండు సంవత్సరాల క్రితం సర్వే నిర్వహించిన అధికారులు ఇప్పటి వరకు అట్టి భూములకు పట్టా పాసు పుస్తకాలు ఇవ్వలేదని మండల అధికారులు, దీనిపై దృష్టి సారించి రైతులకు పట్టాలు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మడకం మహేంద్రనాథ్, కొట్టయ్య, లక్ష్మీదేవి, బాలరాజు, శంకర్, జానకీరావు, వెంకటస్వామి, భూదేవి, వీరయ్య, రమణమ్మ, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ అన్నారు. మండల పరిధిలోని ములకపాడు గ్రామంలో కొర్సా వెంకటేశ్వరరావు (కేవీ) క్రికెట్ టోర్నమెంట్ పోటీలను సోమవారం దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఏజెన్సీ ప్రాంతంలో పుట్టి ఉన్నత స్థాయిలో ఉన్న కొర్సా వెంకటేశ్వరరావు క్రికెట్ పోటీలకు ప్రైజులు స్పాన్సర్ చేయడం ఎంతో ఆనందించదగ్గ విషయమని ఆయన అన్నారు. యువకులు క్రీడా స్ఫూర్తిని చాటి క్రీడల్లో పాల్గొని గెలుపు ఓటములను ఒకే విధంగా స్వీకరించాలని ఆయన తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి పొందిన వారికి రూ.30వేలు, ద్వితీయ బహుమతి పొందిన టీంకు రూ.20వేలు ప్రైజ్ మనీ అందించనున్నారు. ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఏటీపీ రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి జయబాబు, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి, సర్పంచ్‌లు తెల్లం వరలక్ష్మి, తదితరులున్నారు.

# మధిర,ఎర్రుపాలెం మండలాల్లో భట్టి పర్యటన

## -పరామర్శల బాటలో 'భట్టివిక్రమార్క'-చిలుకూరులో పాఠశాల అదనపు గదుల ప్రారంభం

మధిర,మార్చి6(ప్రభాతవార్త

మధిర శాసనసభ్యుడు సిఎల్‌పి నాయకుడు మల్లుభట్టివిక్రమార్క సోమవారం మధిర ఎర్రుపాలెం మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఆయా మండలాలలో ఇటీవలి మృత్యువాతపడిన, అనారోగ్యాలతో చికిత్సలు పొందుతున్న పలు కుటుంబాలను ఆయన పార్టీ మండల,గ్రామస్థాయి నాయకులతో కలిసి పరామర్శించారు. మధిర మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో తొలుత పర్యటించిన ఆయన అక్కడ సర్పంచ్ నిడమానూరు సంధ్యావంశీకృష్ణ ఇంటికి వెళ్ళి కుటుంబపెద్ద అనారోగ్యంలో బాదపడుతున్న పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈక్రమంలోనే అదే గ్రామంలో నూతనంగా మనఊరు-మనబడి' కింద చేపట్టిన అదనపు గదుల నిర్మాణాలను ఆయన ప్రారంభించారు. గ్రామంలో అభివృద్ధి పనులను నిర్వహించడంలో, విద్యార్థులకు ప్రభుత్వ విద్యను ఉన్నతంగా అందించేందుకు అవసరమైన మౌళికసదుపాయాలను కల్పించడంలో యువసర్పంచ్ నిర్వహిస్తున్న,



చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. అలాగే పాఠశాలలో ప్రతి ఏడాది మెరుగైన ఫలితాలతో పాటు విద్యార్థుల భవిష్యత్‌కు అవసరమైన పోటీపరిక్షలకు తర్ఫీదునిస్తూ విధులను బాద్యతగా నిర్వహిస్తున్న పాఠశాల హెచ్‌ఎం ఊట్ల శంకర్‌రావు, ఉపాధ్యాయులను, భట్టివిక్రమార్క అభినందించారు. అనంతరం దెందుకూరు, మాటూరుపేట, మాటూరు గ్రామాలలో ఆయన పర్యటించారు. దెందుకూరులో పమిడిసూరయ్య కుటుంబాన్ని పరామర్శించి, కిడ్నీవ్యాధితో బాదపడుతున్న మగినంరాంబాబు ను కలిసి ఆరోగ్యం విషయాన్ని తెలుసుకున్నారు. ఆయనకు మెరుగైన వైద్యం హైదరాబాద్‌లోని కిమ్స్ లో అందేవిధంగా



స్వయంగా ఉన్నతాధికారులతో భట్టివిక్రమార్క మాట్లాడారు. మాటూరుపేట, మాటూరు గ్రామాలలో పర్యటించిన ఆయన పలుకుటుంబాలను పరామర్శించారు. ఈపర్యటనల్లో ఆయన ప్రత్యేకించి ఆయా గ్రామకమిటీల నాయకులు, గ్రామపెద్దలతో సమావేశమయ్యారు. మధిర మండలంలో జరిగిన కార్యక్రమాలలో మండలకమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్, కుక్కమల్లసునీల్, రావిలాలసత్యనారాయణ, తూమాటినవీన్‌రెడ్డి, దారాబాలరాజు, అద్దంకిరవికుమార్, పులిబండ్లచిట్టిబాబు, కర్నాటిరామారావు, కోటవెంకటకృష్ణ, కొంగలప్రసాద్‌లతో పాటు పలువురు ఉన్నారు.

# తరగతిలో ఇంగ్లీష్‌బోధనపై దృష్టి సారించాలి :ఎంఇవో

మధిరటౌన్,మార్చి6(ప్రభాతవార్త

ఉపాధ్యాయులందరూ పాఠ్యాంశాల బోధనల్లో తమలోని ప్రతిభాపాఠవాలను వినియోగిస్తూ ఆంగ్లమాద్యమంపై దృష్టిసారించాలని మండల విద్యాశాఖాధికారి వై.ప్రభాకర్ అన్నారు. సోమవారం సిరిపురం క్లస్టర్ సమావేశం రామచంద్రాపురంప్రాథమికపాఠశాలలో జరిగింది. ఈకార్య క్ర మంలో క్లస్టర్ పరిధిలోని ఉపాధ్యాయులు



పాల్గొని టిఎల్‌ఎఫ్ ద్వారా సరళీకృతంగా విద్యార్థులకు సబ్జెక్టుల వారిగా బోదించడం చేసారు. ఎంఇవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక విద్యాస్థాయి నుండి ఇంగ్లీష్‌పై విద్యార్థులకు పట్టు ఉండేలా ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి ఉపాధ్యాయులు దృష్టిసారించాలని కోరారు. పాఠశాల హెచ్‌ఎం ఆదినారాయణతో పాటు పలువురు ఉన్నారు.

# ఎండుతున్న మొక్కజొన్న చేలు పట్టించుకోని అధికారులు

బోనకల్, మార్చి 6, ప్రభాతవార్త :

పట్టించుకోని అధికారులు వ్యవసాయ శాఖాధికారులు జెడీఏ, ఏడీఏ, ఏవోలు, ఏఈవోని ఇచ్చిన తప్పుడు రిపోర్ట్‌ని పట్టుకొని నీటి శాఖ వాళ్ళకు ఇవ్వటం ద్వారా ఎండిపోతున్న రైతన్నలు మొక్కజొన్న చేలు పట్టించుకోని జిల్లా కలెక్టర్, ఎన్ఎస్‌బిఈలు, జేఈఈలు, డీఈలు ఎవ్వరికి వారే గొప్ప అనుకుండడం వల్ల రైతులను ఎండబెడుతున్న అన్ని శాఖల అధికారులు వెంటనే మంత్రి, ఎంపీ, జిల్లా



పరిషత్ చైర్మన్ కమల్‌రాజులు రైతులను ఆదుకోవాలని నీటి వారబంధు విధానాన్ని మార్చి మరొక వారం రోజులు పెంచాలని ఎన్ఎస్పీ నీళ్ళు ఇవ్వాలని రైతులు విజ్ఞప్తి చేసుకుంటున్నారు. వెంటనే ఈ రైతులకు కష్టాలను తొలగించడానికి అధికారులుతో మాట్లాడి వెంటనే నీటిని విడుదల చేయాలని కోరుకుంఉటున్నాం. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కామినేని ఉపేందర్, ఆళ్ళపాడు సర్పంచ్ మర్రి తిరుపతిరావు, మండల రైతుబంధు కన్వీనర్ వేమూరి ప్రసాద్ పాల్గొన్నారు.

## వెంకటాపురంలో కంటి వెలుగు ప్రారంభం

ఎర్రుపాలెం, మార్చి 6, ప్రభాతవార్త :

మండలంలోని వెంకటాపురం గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ బొగ్గుల లక్ష్మీ సోమవారం ప్రారంభించారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా వెంకటాపురం, లక్ష్మీపురం గ్రామాలలో మొత్తం 315 మందికి మందికి పరీక్షలు జరిపి వారిలో 69మందికి మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేసి 21మందిని ఆపరేషన్ నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్టోమెట్రిస్ట్‌లు



రవిరాజా, సాయికిరణ్, హెచ్‌ఈవో సదాశివరపు, సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు బొగ్గుల గోవర్ధనరెడ్డి టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు లక్కిరెడ్డి కృష్ణారెడ్డి, సూపర్‌వైజర్లు కె వెంకటేశ్వరరావు, పద్మావతి, హెల్త్ అసిస్టెంట్ శాయిరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పి కుమారి, డీఈవోలు గోపాలకృష్ణ, దృవకుమార్, సెక్రటరీ శివమాదవ్, ఎఎన్‌ఎంలు రత్నమాల, నాగమణి, రాణి, ఆశాకార్యకర్తలు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రారంభమైన హోలీ సంబరాలు



కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 6

ప్రతి ఏడాది హోలీ ఎపుడు జరపాలో సరైన నిర్ణయం లేకపోవడంతో సింగరేణి మండలంలో హోలీ సంబరాలు సోమ, మంగళవారాలు నిర్వహిస్తున్నారు పలు గ్రామాలలో సోమవారం యువకులు మహిళలు, చిన్నారులు, కేరింతలు కొడుతు రంగులు చల్లుకుని హోలీ వేడుకలు నిర్వహించారు. బానోతు బాలు నాయక్ ఆధ్వర యంలో నాయకులు అజ్మీర వీరన్న నివాసానికి వెళ్లి రంగులు పూసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేత వీరన్న మాట్లాడుతూ ప్రజలు ప్రశాంత వాతావరణంలో హోలీ జరుపుకోవాలని అన్నదమ్ముల్లా అందరూ వేడుక చేసుకోవాలని పిలుపునిచ్చారు. కాగా కారేపల్లిలో హోలీ వేడుకలకు ఏర్పాటు చేసిన రంగుల దుకాణాల వద్ద సందడి కనిపించలేదు.




## అంధత్వం లేని తెలంగాణే సిఎం లక్ష్యం



మధిర,మార్చి6(ప్రభాతవార్త

కంటిసమస్యలు లేకుండా చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ కంటివెలుగు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టడం జరుగుతోందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ కోరారు. సోమవారం మండల పరిధిలోని నిదానపురం గ్రామంలో ఏర్పాటుచేసిన రెండోవిడత కంటివెలుగు శిబిరాన్ని ఆయన సర్పంచ్ బాదాకృష్ణారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధత్వ నివారణ లక్ష్యంగా భావి తెలంగాణ నిర్మాణం ద్వారా ఆరోగ్యపరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేకదృష్టిసారించిందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో కె.విజయభాస్కర్‌రెడ్డి, ఎంపిపి మెండెంలలిత, ఎఎంసి మాజీ ఛైర్మన్ చిత్తారునాగేశ్వరరావు, ఎంపిటిసి మరియమ్మ, బిఆర్ఎస్ నాయకులు రావూరి శ్రీనివాసరావు, కరివేద సుధాకర్, వైధ్యాధికారులు వెంకటేష్,శ్రీకాంత్,సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాను నిలువరించండి



మధిర,మార్చి6(ప్రభాతవార్త

మండలంలోని వివిధ ప్రాంతాల నుండి వైరా నదినుండి అక్రమంగా ట్రాక్టర్లు, లారీల ద్వారా తరలుతున్న ఇసుకను నిలువరించాలని కోరుతూ సోమవారం మధిర తహశీల్దార్ కృష్ణసాగరపురాజేష్‌కు బిజెపి నాయకులు వినతిపత్రాన్ని అందచేసారు. ఈసందర్భంగా ఆపార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఏలూరినాగేశ్వరరావు మాట్లాడుతూ, అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్లు, భారీ లారీలు విపరీతమైన వేగంతో రోడ్లపై నుండి ప్రయాణిస్తున్నాయని, వీటివలన ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉన్నదన్నారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంలో అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పెరుమాళ్ళపల్లివిజయరాజు, చిలువేరుసాంబశివరావు రామిశెట్టి నాగేశ్వరరావు, పాపట్లం ^మేష్,మర్శకట్ల స్వర్ణాకర్, బియ్యపురామకృష్ణ తదితరులున్నారు.

## న్యూట్రీషియన్ కిట్‌ల పంపిణి

మధిరటౌన్,మార్చి6(ప్రభాతవార్త




ప్రధానమంత్రి క్షయవ్యాధి నిర్మూలనలో బాగంగా రాజ్యసభ సభ్యులు డా.బండి పార్ధ సారధిరెడ్డి ఆధ్వర్యంలో హెటిరోడ్రగ్ సౌజన్యంతో జిల్లా వ్యాప్తంగా క్షయ వ్యాధిగ్రస్తులకు అందచేస్తున్న న్యూట్రీషియన్ కిట్‌లను సోమవారం మధిర సిహెచ్‌సిలో వైధ్యాధికారి కనకపూడిఅనిల్‌కుమార్ చేతులమీదుగా పంపిణీచేసారు. మధిర టిబియూనిట్ కింద నమోదై ఉన్న వ్యాధిగ్రస్తులకు మందులతో పాటు పౌష్టికాహారాన్ని అందించడం వలన వారికి ఆరోగ్యకరంగా మారేందుకు దోహదపడుతుందని డా.అనిల్ అన్నారు. ఈకార్యక్రమంలో వైద్యులు వెంకటేశ్వర్లు,వెంకటేష్,పృద్వి,శ్రీనివాస్, ఎస్‌టిఎస్ సందీప్‌లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.




## పంచాయతీ కార్యాలయంలో ఆయుష్మాన్ భారత్ కార్డు

*చుంచుపల్లి, మార్చి 6 - ప్రభాతవార్త:*



మండలంలోని గౌతంపూర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పొడియం సుజాత ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ కార్డు (ఆరోగ్యశ్రీ) ఆన్‌లైన్ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్రవంతి, వార్డు సభ్యులు విజయ, రాజు, సెక్రటరీ షర్మిల, క్రాంతి, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీఎంఎస్ ఆధ్వర్యంలో వినతి

*కొత్తగూడెం టౌన్, మార్చి 6 - ప్రభాతవార్త:*



చాలీచాలనీ వేతనాలతో ఇబ్బందులు పడుతున్న, గత ఆరు నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు పడుతున్న తమకు న్యాయం చేయాలని కాంట్రాక్టు కార్మికులు బీఎంఎస్ నాయకులను కోరారు. కోటక్ ఇంచార్జి శివకుమార్‌తో మాట్లాడారు. తమ సమస్యను వెంటనే పరిష్కరించాలని, తమకు న్యాయం చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించారు. డీవైజీఎంను కలిసి కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై బీఎంఎస్ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, నిర్మల, కుమార్, మొగిలిపాక రవి, ఆనంద్, పూర్ణ, అస్లాం, జశ్వంత్, సాయిరాం, రమేష్‌లు పాల్గొన్నారు.

## మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

*కొత్తగూడెం లీగల్, మార్చి 6 - ప్రభాతవార్త:*

మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.శ్యాంశ్రీ అన్నారు. సోమవారం బాబూక్యాంప్‌లోని బృందావనం చిల్డ్రన్ పార్కులోని సమావేశ మదిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోతనసవాల్లో భాగంగా న్యాయ అవగాహనకార్యక్రమాన్ని నిర్వహించారు. సెక్షన్ 125 సీఆర్‌పీసీ ప్రకారం భర్త నుంచి భార్య త్వరితగతిన భరణంను పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది లక్కినేని సత్యనారాయణ, లీగల్ ఎయిడ్‌డిఫెన్స్ కౌన్సిల్స్ నుంచి చీఫ్ వి.పురుషోత్తమరావు, డిప్యూటీ నిరంజన్‌రావు, పర్వీన్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**- భద్రాద్రి జిల్లా ఎస్పీ వినీత్**
**- ఏబీఎన్ రాజు మెమోరియల్ ఆధ్వర్యంలో పోలీస్ మీడియా క్రికెట్ మ్యాచ్**
**- విజేత పోలీస్ జట్టు**

*కొత్తగూడెం స్పోర్ట్స్, మార్చి 6 - ప్రభాతవార్త:*











క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ వినీత్ అన్నారు. సోమవారం కొత్తగూడెం ప్రకాశం మైదానంలో ఏబీఎన్ రాజు మెమోరియల్ ఆధ్వర్యంలో పోలీస్ అండ్ మీడియా జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ నిర్వహించగా ముఖ్య అతిథిగా పాల్గొని ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు దుద్దుకూరి రామారావు బౌలింగ్ చేయగా ఎస్పీ బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... టీవీ జర్నలిస్టు రాజు మృతి తీరని లోటని, అతని జ్ఞాపకార్థం స్నేహపూర్వకంగా క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం స్వాగతిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జరిగిన మ్యాచ్‌లో 16 ఓవర్లకు గాను 6 వికెట్లు కోల్పోయి 160 పరుగులు పోలీస్ జట్టు చేసింది. మీడియా జట్టు 5 వికెట్లు కోల్పోయి నిర్ణీత ఓవర్లలో 98 పరుగులు చేసి ఓటమి పాలైంది. సీఐ నాగరాజు, ఎస్సై నరేష్‌లు మంచి ప్రతిభ కనవర్చారు. భద్రాచలం ఏఎస్పీ పంజక్ పరితోషి బౌలింగ్ చేశారు. పాల్వంచ ఎస్సై నరేష్ 56 పరుగులు చేయగా పాల్వంచ సీఐ నాగరాజు 46 పరుగు లు సాధించి పోలీ స్ టీమ్ కు కీల క భాగస్వామ్యాన్ని అందించారు. మీడియా జట్టు 161 పరుగుల లక్ష్యాన్ని చేధించడంలో విఫలమై ఓటమి చవిచూసింది. మీడియా జట్టులో తన అద్భుతమైన ప్రదర్శన కనపర్చిన శంకర్ 33 పరుగులతో పాటు 2 వికెట్లు తీశారు. మంచి స్కోర్‌తో ముందుండి నడిపించడంలో కీలకపాత్ర పోషించగా ప్రవీణ్ 23 పరుగులు, భాస్కర్ 20 పరుగులు చేసి శంకర్‌కు మంచి భాగస్వామ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్‌కుమార్, ఐజేయూ జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాస్, వార్తా స్టాఫర్ శంకర్, రిపోర్టర్ బాబు, ఆంధ్రజ్యోతి పాత్రికేయులు జోగం తారక రామారావు, గుణ సురేష్ మేడి, యెర్రా సర్వేశ్, టీవీ రిపోర్టర్ రాజు కుటుంబ సభ్యులు లక్ష్మణన, వాహబ్, జమీల్, ప్రతాప్, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో డబుల్‌బెడ్‌రూంల పరిశీలన

*పాల్వంచ, మార్చి 6 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని నవభారత్ పరిసర ప్రాంతంలో నిర్మాణ దశలో ఉన్న డబుల్‌బెడ్‌రూంల పరిశీలనకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ, పార్టీ బృందం పోవడం జరిగింది. బీజేపీ పార్టీ రాకను ముందే పసిగట్టిన స్థానిక అధికారులు డబుల్‌బెడ్‌రూంలకు వెళ్లే గేటుకు తాళం వేశారు. అనంతరం పాల్వంచ దమ్మపేట సెంటర్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పాల్వంచ నవభారత్ వద్ద ఇంకా పూర్తి కాని డబుల్‌బెడ్‌రూం సుమారు ఆరు వేల ధరఖాస్తులు వస్తే స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, అధికారులు అనాలోచితంగా నిర్ణయాలు తీసుకునే అధికార పార్టీ కార్యకర్తలకు పూర్తిగా అనర్హులకు డబుల్‌బెడ్‌రూంలను కేటాయించాలని అన్నారు. అధికార పార్టీ నాయకులు కొందరు డబుల్‌బెడ్‌రూంలకు లక్ష రూపాయలు వసూలు చేసినారని ప్రజలు బాహాటంగా చెప్తున్న ఉన్న అధికారులు విచారణ చెయ్యకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. నిజమైన అర్హులను పక్కన పెట్టి అధికార పార్టీ నాయకుడి కనుసన్నల్లో జరిగిన సర్వేను తక్షణం రద్దు చేసి ప్రతీ వార్డులో ప్రజల సమక్షంలో పేదలను గుర్తించి వారికే డబుల్‌బెడ్‌రూంలు కేటాయించాలని బీజేపీ డిమాండ్ చేస్తుందని అన్నారు. అసలు పూర్తి కానీ ఇళ్లకు డ్రా తీయడంలోనే ఈ ప్రభుత్వ డొల్లతనం బయటపడిందని అన్నారు. కేవలం ఈ నియోజకవర్గంలో దళితబంధుకు డబ్బులు తీసుకున్న వనమా కుటుంబం డబ్బులు ఇచ్చిన వారు అడగటంతో ఆ డబ్బులకు బదులు డబుల్‌బెడ్‌రూంలు కూడా పూర్తిగా నాణ్యత లోపంగా నిర్మాణం అవుతున్నాయని, ఈ విషయంపై కూడా కలెక్టర్ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తుందని అన్నారు. యడ్లపల్లి శ్రీనివాస్, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, మనుపురి ప్రభాకర్, రవీందర్, కటికాల రంజిత్, మాలోత్ ప్రశాంత్, లక్ష్మణ్, హరి హరన్, విజయ్‌లు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఆస్ట్రేలియాలో ఉద్యోగ అవకాశాలు

**- జిల్లా ఉపాధి కల్పన అధికారిణి విజేత**

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 6 - (ప్రభాతవార్త):* జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతకు ఆస్ట్రేలియా దేశంలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి వేల్పుల విజేత ప్రకటించారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... ఉపాధి కల్పన, శిక్షణ శాఖ వారి సంస్థ అయిన టామ్‌కామ్ (తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవన్ కంపెనీ లిమిటెడ్) ద్వారా ఆస్ట్రేలియా దేశంలో హెవీ మెయింటెనెన్స్ టెక్నీషియన్ ఫిట్టర్ ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు ఆమె చెప్పారు.

**- అర్హతలు ఇవే :** ఐటీఐ ఫిట్టర్ పాస్ అయి ఉండాలి. ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్ కోసం ఐఈఎల్‌టీఎస్ ఎగ్జామ్‌లో 5 స్కోర్ ఉండాలి. లేదా ఎస్ఎస్‌సీ, ఐటీఐ ఇంగ్లీష్ మీడియంలో అయినా చదివి ఉండాలి. వయస్సు 40 సంవత్సరాలు లోపు ఉండాలి. కనీసం 5 సంవత్సరాలు కోల్ మైనింగ్‌లో పనిచేసిన అనుభవం ఉండాలి. ఎంపికైన వారికి జీతం సంవత్సరానికి రూ.37 లక్షల నుంచి రూ.69 లక్షల వరకు ఉంటుంది. వీసా కాలపరిమితి నాలుగు సంవత్సరాలు మాత్రమే. ఆసక్తి, అర్హత ఉన్న, అనుభవం కలిగిన వారు తమ దరఖాస్తులను ఈ నెల 14వ తేదీలోపు కలెక్టరేట్‌లోని ఎస్ 26 రూమ్‌లో అభ్యర్థులు స్వయంగా వచ్చి అందజేయాలని సూచించారు. మరింత సమాచారం కోసం తమ కార్యాలయంలో సంప్రదించాలని చెప్పారు.






## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

*కొత్తగూడెం, మార్చి 6 - (ప్రభాతవార్త):*



సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం టీఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సత్తుపల్లి జేవీఆర్‌వోసీ, కిస్టారం ఓసీలను సందర్శించారు. ఉద్యోగుల సమస్యలపై ఏరియా జీఎం జక్కం రమేష్‌తో పాటు ప్రాజెక్టు అధికారులు వెంకటాచారీ, నరసింహారావులతో కార్మికుల సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా ఈపీసీహెచ్‌పీ ఉద్యోగులకు సంబంధించి బస్సు షెల్టర్, క్యాంటీన్ వసతి గురించి, డస్ట్ నివారణకు సంబంధించి, సీఈఆర్ క్లబ్ మెంబర్‌షిప్ సంబంధించిన గిఫ్టులను వెంటనే ఇవ్వాలని, పీవీఎన్‌సీ కాలనీ సంబంధించిన రోడ్లు, డ్రైనేజీలను వెంటనే పూర్తి చేయాలని చెప్పారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో అధికారులతో చర్చించారు. వెంటనే సమస్యలను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిమ్మల రాజు, జేఎస్ఆర్ మూర్తి, చెన్నకేశవ, మాధవరెడ్డి, రమేష్, శేషగిరిరావు, ఉపేంద్రా చారీ, శ్రీను, యూసుఫ్, సురేష్, రఫీ, లక్ష్మణ్, శ్రీదర్, కిషన్, హరీష్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కాలేజీలో మహిళా దినోత్సవం

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 6 - (ప్రభాతవార్త):*




స్థానిక మహిళా గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కాలేజీలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో మహిళలు ప్రదర్శిస్తున్న విజయాలను కళ్లకు కట్టినట్లుగా తమ సాంస్కృతిక కార్యక్రమాలతో తెలియజేశారు. ప్రిన్సిపాల్ రాజేశ్వరి, సఖి టీం కో ఆర్డినేటర్ శుభశ్రీ, రూప, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మహిళలకు ఆటల పోటీలు

*కొత్తగూడెం టౌన్, మార్చి 6 - (ప్రభాతవార్త):*



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రామవరం కమ్యూనిటీ హాల్, గౌతంపూర్ కమ్యూనిటీ హాల్, మేషన్ కాలనీ రామవరంలోని సేవా సభ్యులకు, మహిళలకు సోమవారం ఆటల పోటీలు నిర్వహించారు. ఏరియా జీఎం జక్కం రమేష్, సేవా అధ్యక్షురాలు వాణిరమేష్‌ల సూచనల మేరకు ఈ పోటీలు నిర్వహించారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని ఈ పోటీలను ప్రారంభించారు. విజేతలకు 10వ తేదీన ఆర్‌సీవోఏ క్లబ్ రుద్రంపూర్‌లో జరిగే ప్రధాన వేడుకల్లో బహుమతి ప్రధానం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫాతిమా రజాక్, కో ఆర్డినేటర్ శ్రీనివాస్‌రెడ్డి, అనిత, ఆదిలక్ష్మీ, మహిళలు పాల్గొన్నారు.

## కిష్టారం ఓసీలో నూతన మోటార్ సైకిల్ షెడ్ ప్రారంభం

*కొత్తగూడెం, మార్చి 6 - (ప్రభాతవార్త):*



సింగరేణి కొత్తగూడెం ఏరియా సత్తుపల్లిలోని కిష్టారం ఓసీలో ఇటీవల నూతనంగా నిర్మించిన మోటార్ సైకిల్ షెడ్‌ను ఏజీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్ ప్రారంభించారు. గుర్తింపు సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ మాట్లాడుతూ... బైక్ షెడ్ కోసం ఇటీవల ఏరియా జీఎం జక్కం రమేష్‌ను కలిసి విన్నవించగా ఆయన స్పందించి వెనువెంటనే షెడ్‌ను ఏర్పాటు చేయించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అదే విధంగా క్యాంటీన్, రెస్ట్‌హాల్, యంత్రాల మరమ్మతులు, భవన నిర్మాణాలు త్వరగా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిష్టారం ఓసీ పీవో ఎంవీ నరసింహారావు, మేనేజర్ ఎం. వెంకటేశ్వరరావు, మురళీకృష్ణ, సందీప్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక పత్రాలు అందజేత

*కొత్తగూడెం, మార్చి 6 - (ప్రభాతవార్త):*



కార్పోరేట్ ఏరియా నుంచి కారుణ్య నియామకాల కోసం మెడికల్ ఇన్ వాలిడేట్ అయిన కార్మికుల పిల్లలకు జీఎం పర్సనల్ వెల్ఫేర్ ఆర్‌సీ కే.బసవయ్య ఉద్యోగ నియామకాల ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా జీఎం పర్సనల్ మాట్లాడుతూ... సీఎం కేసీఆర్, సీఎండీ శ్రీధర్‌ల ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల్లో భాగంగా మేఘనకు నియామక పత్రాలు అందజేయడం జరిగిందని చెప్పారు. సింగరేణిలో ఉద్యోగం పొందడం అదృష్టం అని, నీతి, నిజాయితీతో విధులు నిర్వహించాలని చెప్పారు. అధికారుల ఆదేశాలు పాటిస్తూ సంస్థ పురోగాభివృద్ధికి తోడ్పాటును అందించాలన్నారు. డీజీఎం పర్సనల్ కే.శ్రీనివాసరావు, ముకుంద సత్యనారాయణ, శివకుమార్, సీనియర్ పీవోలు పాల్గొన్నారు.

## గోటి తలంబ్రాలతో భద్రాచలం బయల్దేరిన భక్తులు

**- భక్తులకు అల్పాహారం ఏర్పాటు**

*జూలూరుపాడు, మార్చి 6 - (ప్రభాతవార్త):*



మండలంలోని జూలూరుపాడు రాజారావుపేట, అన్నారుపాడు, గుండెపుడి గ్రామాలకు చెందిన భకునతలు సోమవారం గోటి తలంబ్రాలతో భద్రాచలం బయల్దేరి వెళ్లారు. త్వరలో భద్రాచలంలో శ్రీరామనవమి సందర్భంగా జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణానికి భక్తులు భక్తిశ్రద్ధలతో గోటితో వలిచిన తలంబ్రాల బియ్యాన్ని దేవాలయం వద్ద సమర్పించేందుకు పాదయాత్రగా బయల్దేరారు. జై శ్రీరాం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ జెండాలు చేతబూని గ్రామంలోని ఆలయాల నుంచి మహిళలు యువకులు,గ్రామస్తులు ఉదయం బయల్దేరారు. మార్గమధ్యంలో కొమ్ముగూడెం పెద్దమ్మతల్లి దేవాలయం వద్ద తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ధరావత్ సురేష్, శాంతి కుమారి దంపతులు, బోడా కృష్ణ, వీరన్న, మధు, రాములు, గ్రామ యువకులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు హోలీ సంబురాలు

*లక్ష్మీదేవిపల్లి, మార్చి 6 - (ప్రభాతవార్త):*



మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ముందస్తు హోలీ సంబురాలు నిర్వహించారు. హెచ్ఎం మేకల జ్యోతిరాణి ఆధ్వర్యంలో సహజ సిద్ధంగా తయారు చేసిన రంగులతో పిల్లలకు హోలీ ఆడించారు. హానికరమైన రంగులను వాడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు సరస్వతి, పేరెంట్స్ కల్యాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## త్రివేణి పాఠశాలలో ముందస్తు హోలీ వేడుకలు

*లక్ష్మీదేవిపల్లి, మార్చి 6 - (ప్రభాతవార్త):*



మండల కేంద్రంలోని స్థానిక త్రివేణి పాఠశాలలో సోమవారం ముందస్తు హోలీ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌శ్రీం హోలీ పండుగ ప్రాముఖ్య తను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులందరూ ఆనంద కేరింతలతో ఒకరిపై మరొకరు రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. విద్యాసంస్థల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, వీరేంద్ర చౌదరి, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ సురేష్, శ్రీనివాస్‌సింగ్, కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య పాల్గొన్నారు.

# రంగం ఏదైనా పురుషులతో సమానంగా మహిళలు ఎదగాలి

### -డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి

భద్రాచలం, ప్రభాతవార్త :

రంగం ఏదైనా ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి నారీమణులు ఇంటికి పరిమితం కాదంటూ పురుషులకు దీటుగా నిర్మాణ రంగం నుండి నింగిలోకి దూసుకుంటూ విజయాలు సాధిస్తున్నారని గిరిజన సంక్షేమ శాఖ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి అన్నారు. సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఐటీడీఏ కార్యాలయం ప్రాంగణములో కార్యాలయంలోని మహిళలు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని, ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ.. ప్రతి రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి వారి హక్కుల గురించి అవగాహ కల్పించడానికి



స్త్రీలను గౌరవించేందుకు ప్రతి సంవత్సరం మార్చి 8న మహిళా దినోత్సవం జరుపుకుంటారని మహిళల స్థితిగతులను బలోపేతం చేయడానికి భారత రాజ్యాంగం వారికి కొన్ని హక్కులను కల్పించడం జరిగిందని, పురుషాధిక్యత నుంచి స్త్రీలకు స్వేచ్ఛ, ఆర్థిక, రాజకీయ సమానత్వం కోసం, ఎన్ని చట్టాలు తెచ్చినా మహిళలు ఇంకా వివక్షతకు గురి అవుతున్నారని, దానిని రూపుమాపడానికి మమందరం కలిసికట్టుగా ఉండి విజయాన్ని సాధించాలని అన్నారు. అనంతరం మహిళలతో కలిసి క్రీడలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిధిలోని వివిధ కార్యాలయాల్లో పనిచేస్తున్న మహిళలు సులోచన, భవాని, మాధవి, మణికుమారి, స్వాతి, అలివేలు మంగతాయారు, పార్వతీ, రాజ్యలక్ష్మి, సరోజినీ, కృష్ణవేణి, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సాధికారతకు కృషి చేయాల్సిన అవసరం ఉంది

### - జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 6 - ప్రభాతవార్త:

మహిళల సాధికారతకు కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహిళల సాధికారత, హక్కులు, అవకాశాలు కల్పించడం, స్త్రీ, పురుష అసమానతలు, మహిళపై హింసా దాడులతో పాటు ప్రభావితం చేసే అంశాలకు దూరంగా ఉంటామని, ఎలాంటి పక్షపాతాలను ప్రభావితం చేయడం కానీ ప్రదర్శించకుండా మానవత్వాన్ని చాటుతామని ప్రతిజ్ఞ చేపించారు. తమ సంతతికి సమాజం పట్ల గౌరవం,



సమానత్వపు విలువలతో పెంచుతామని, సత్ప్రవర్తన చర్యలతో విలువలను కాపాడుతూ మహిళలు సాధించిన విజయాలను, మానవాళికి మహిళలు చేస్తున్న సేవల పట్ల సోదరభావం కలిగి ఉంటామని ప్రతిజ్ఞ చేపించారు. అంతకు ముందు ఇదే అంశాలపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో కలెక్టర్ సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమాధికారి లెనీనా, జెడ్పీ సీఈవో విద్యా లత, డీఎంహెచ్వో శిరీష, ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి, ఎస్సీ అభివృద్ధి అధికారిణి అనసూర్య, సర్వే సహాయ సంచాలకులు కుసుమ కుమారి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# హోళీ పండుగ శుభాకాంక్షలు

### -ఐటిడిఏ పీవో గౌతమ్ పోట్రు

భద్రాచలం, ప్రభాతవార్త :

ఏజెన్సీ ఏరియాల పరిధిలో వివిధ కార్యాలయాలలో పనిచేయుచున్న ఉద్యోగులు, ఆశ్రమ గురుకుల పాఠశాలలో పనిచేయుచున్న ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, గిరిజన విద్యార్థిని విద్యార్థులకు హోళీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నాట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రూ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం చతుర్దశి నాడు కాముని దహనం జరిపి మరుసటి రోజు



పాల్గున్ పౌర్ణమి రోజు హోలీ పండుగను జరుపుకుంటారని, వసంత కాలంలో వాతావరణం చలి నుండి వేడికి మారడం వల జ్వరం, జలుబు, లాంటి వ్యాధులు ప్రబలుతాయి కాబట్టి కొన్ని ఔషధ మొక్కల నుంచి తయారుచేసిన సహాజమైన రంగులు కలిపి నీటిని చల్లుకోవడం వలన ఈ వ్యాధుల వ్యాప్తి నుంచి బయటపడవచ్చని నమ్మకంతో ఈ పండుగను జరుపుకుంటారని, ఈ పండుల అంటే అందరికి ఆనందమే కానీ నమ్మకృతో ఈ పండుగ జరుపుకుంటారని, ఈ పండుగ అంటే అందరికీ ఆనందమే కానీ స్వయంకృత అపరాధం వలన ఇబ్బందులు కొన్ని తెచ్చుకోకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని తెలుపుతూ అందరూ సంతోషంగా హోలీ పండుగ జరుపుకున్నాట్లు ఆయన అన్నారు.

# శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ధ్వజస్వంభం పున: ప్రతిష్టలో పాల్గొన్న ప్రభుత్వ విప్

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం ఇరవెండి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ధ్వజస్తంభం పున: ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హాజరయ్యారు. వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. తొలిత వారికి ఆలయ కిమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వాచనాలను అందించారు. స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని



ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆ దేవుడు ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలందరూ అన్ని విధాలుగా రైతుల అభివృద్ధి చెందాలి, పాడి పరిశ్రమ పరంగా అన్ని రంగాలలో గ్రామ అభివృద్ధి చెందాలని ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య, మాజీ తానా అధ్యక్షులు తాళ్లూరి జయశంకర్ నీలిమ దంపతులు, ఇరవెండి మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని నిరుపేదలకు ఉచితంగా డబుల్‌బెడ్‌రూం ఇళ్లు

### - గ్రీవెన్స్‌డేలో కలెక్టర్ అనుదీప్

కొత్తగూడెం, మార్చి 6 - ప్రభాతవార్త:



ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఇల్లు లేని నిరుపేదలకు రెండు పడక గదులు ఉచితంగా ఇస్తున్నామని, ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని కలెక్టరన అనుదీప్ అన్నారు. సోమవారం ఐడీవోసీలో జరిగిన ప్రజావాణిలో ఆయన వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. కొత్తగూడెం, పాల్వంచలో అనర్హులకు ఇళ్ల మంజూరు చేశారని వచ్చిన ఫిర్యాదులపై కలెక్టర్ స్పందించారు. ఎక్కువ ఆదాయం, ఇళ్లున్న వారుంటే వివరాలు అందజేయాలని, విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకుంటా మన్నారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కేటాయింపునకు ఎవరైనా డబ్బులు అడిగితే అటువంటి వారిపై క్రిమినల్‌కేసులు నమోదు చేస్తామని అన్నారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కేటాయింపునకు వచ్చిన ధరఖాస్తులు ప్రకారం లబ్దిదారుల సమక్షంలో వీడియోగ్రాఫీ నడుమ లాటరీ నిర్వహిం చడం జరిగిందని, అనర్హులకు కేటాయించినట్లు వచ్చిన ఆరోపణలపై క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా విచారణ నిర్వహిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గ్రూప్ -4 శిక్షణకు అభ్యర్థుల నుండి ధరఖాస్తుల ఆహ్వానం

### -ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

భద్రాచలం, ప్రభాతవార్త :

గిరిజన అభ్యర్థులు అధిక సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేలా ఐటీడీఏ ద్వారా సహకారం అందించడం కొరకు ఐటీడీఏ భద్రాచలం వారి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు గ్రూప్-4 ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షలకై రెండు నెలల ఉచిత శిక్షణ కల్పించుటకు దరఖాస్తులను స్వీకరించబడునని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల గ్రూప్-4 ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలకు పోటీపడే గిరిజన యువకులు గ్రాడ్యుయేట్ సర్టిఫికేట్, టిఎస్‌పిఎస్‌సి గ్రూప్-4, అప్లికేషన్ ఫామ్, పాస్ ఫోటో, కులము, ఆదాయం, ఆధార్ కార్డు, స్టడీ పత్రాలతో భవిత సెల్ ఐటీడీఏ భద్రావలం, యూత్ ట్రైనింగ్ సెంటర్ సుదిమల్ల, ఇల్లందు, యూత్ ట్రైనింగ్ సెంటర్ మద్దులపలిలన ఖమ్మం నందు 13వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోగలరని, వివారలకు వైటిసి ఇల్లందు 8106141505, వైటిసి ఖమ్మం 9676744742, భవిత సెల్ ఐటీడీఏ భద్రావలం 8143840906 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరని ఆయన కోరారు.

# సీతమ్మసాగర్ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

### -గ్రీవెన్స్‌డేలో కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన భూ నిర్వాసిత రైతాంగం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గోదావరి వద్ద రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న సీతమ్మసాగర్ ప్రాజెక్టుతో భూములు కోల్పోతున్న రైతాంగానికి నష్టపరిహారం అందించాలని సీతమ్మసాగర్ ప్రాజెక్టు భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు, పలువురు రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కలెక్టర్ అనుదీప్‌కు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్టు కోసం రెండవ సారి భూసేకరణపై రైతాంగానికి తెలియకుండా సర్వే నిర్వహించడం అన్యాయమని, నష్టపోతున్న రైతులకు ఎకరానికి రూ.30లక్షలు చెల్లించాలని, వర్షాకాలంలో వచ్చే వరదలకు నీటి మల్లింపుపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో రైతులకు ప్రజలకు చెప్పాలని వారు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. అసలు ప్రాజెక్టు డీపీఆర్‌ను ప్రజల ముందు ఉంచాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. రైతులు కుప్పి కామరాజు, కొడియం బుజ్జి, కోండ్రు లవేందర్, లలిత, పాల్గొన్నారు.

## శ్రీరక్ష హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సీపీఆర్ మీద అవగాహన

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 6, ప్రభాతవార్త :



స్థానిక గుట్టల బజార్ నందు శ్రీ రామకృష్ణ విద్యాలయంలో పాఠశాల సోమవారం విద్యార్థులకు శ్రీ రక్ష హస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో సీపీఆర్ చేసే విధానంపై అవగాహన నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితుల్లో హఠాత్తుగా గుండెనొప్పి వచ్చి వయస్సుతో సంబంధం లేకుండా కుప్ప కూలిపోతున్నారు. అటువంటి సమయంలో అంబులెన్స్ వచ్చే లోపు ఏమి చేయాలనే అవగాహన ఎంతో ముఖ్యం కాబట్టి పాఠశాల విద్యార్థులకు, పాఠశాల సిబ్బందికి అవగాహన కల్పించినట్టు రక్ష ఆస్పత్రి ఎండీ ప్రముఖ వైద్యులు డా॥ గోంగూర వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్య సంతోష్ గౌతం మాట్లాడుతూ..... మానస, సిస్టర్ వనజ సీపీఆర్ గురించి, బీఎల్ఎస్, బెసిక్ లైఫ్ సపోర్ట్ గురించి చాలా చక్కగా పిల్లలకు, టీచర్స్‌కి వివరించి వాళ్ళతో కూడా ప్రదర్శింప చేశారు. శ్రీరక్ష హాస్పిటల్స్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారఠశాల కార్యదర్శి ఎన్ శ్రీనివాస్, పాఠశాల ప్రధానాచార్య సంతోషగౌతం, పాఠశాల అధ్యాపక, అద్యపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వీడీవోస్ కాలనీ రెజొనెన్స్ఇన్ఫోలో హోళీ వేడుకలు

ఖమ్మం విద్యా విభాగం, మార్చి6 ప్రభాతవార్త:




హోళీ వేడుకలు వీడీవోస్ కాలనీలోని రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు నీలిమ, ఆర్.వి నాగేంద్ర కుమార్, కె. శ్రీధర్‌రావులు మాట్లాడుతూ.. కుల, మత, వర్గ బేధాలకు అతీతంగా చిన్నా, పెద్ద వ్యత్యాసం లేకుండా ఫాల్గుణ పౌర్ణమినాడు జరుపుకునే వేడుక హోళీ అని, ప్రకృతి కాంతి నూతన శోభను సంతరించుకుని కన్నుల పండుగైనప్పుడు ఆ కాంతికి స్వాగతం పలకడం ఈ వసంతోత్సవ పండుగ ప్రధాన ఉద్దేశమని అన్నారు. అదేవిధంగా ప్రకృతిలో ఎన్నో రంగులు ఉన్నాయని, మన జీవన విధానం కూడా రంగులో మమేకమై ఉందని, ప్రకృతి నిరంతరం ఎలా మార్పులకు లోనవుతుందో మనిషి భావోద్వేగాలు కూడా అలాగే మారుతూ ఉంటాయని, హోళీ వేడుకల్లో సహజమైన రంగులు మాత్రమే వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## రెజొనెన్స్ శ్రీనగర్ స్కూల్లో హోళీ వేడుకలు

ఖమ్మం విద్యా విభాగం, మార్చి3 ప్రభాతవార్త:



రెజొనెన్స్ శ్రీ నగర్ స్కూల్లో సోమవారం హోళీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు హోళీ వేడుకల్లో పాల్గొని తమ స్నేహితులు, ఉపాధ్యాయులకు రంగులను చల్లుతూ ఒకరికి ఒకరు హోళీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ రంగేళిని ఎంతో ఉత్సాహంగా కేరింతల నడుమ జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు పాల్గొని మాట్లాడుతూ.. హోళీ పండుగను, కాముని దహనం అని కూడా అంటారని, దేశంలో అత్యంత వైభవపేత వేడుకగా జరుపుకునే పండుగలలో ఇది ఒకటని పండుగ విశిష్టతను తెలియజేశారు. అదేవిధంగా సత్యయుగం నాటి నుంచి ఈ పండుగను జరుపుకుంటూన్నారని, అగ్నితో పునీతమై మనలోని చెడు కోరికలను దహింప చేసుకొని సమాజహితాన్ని కోరుకుంటుందని అన్నారు. రెజొనెన్స్ స్కూల్ ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయగా పనిచేస్తుందన్నారు. అనంతరం డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ.. హోళీ పండుగ ప్రాముఖ్యత, సంస్కృతి సాంప్రదాయాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం. ప్రసన్నరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఎనర్జీ డ్రింక్ పంపిణీ

పాల్వంచ, మార్చి 6 - ప్రభాతవార్త:



శ్రీరామనవమి కల్యాణం సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామ ఆలయానికి గోటి తలంబ్రాలతో బయల్దేరిన సుజాతనగర్ మహిళా భక్తులకు పాల్వంచ ఆర్యవైశ్య మహాసభ, వాసవీ క్లబ్, వరనతక సంఘం ఆధ్వర్యంలో వారికి కావాల్సిన ఎనర్జీ ఫుడ్స్ అంటే జీడిపప్పు, ద్రాక్ష పుచ్చకాయ ముక్కలు, గ్లూకోజ్ పౌడర్‌ను అందించారు. అలసట రాకుండా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్, తాటికొండ సురేష్, బచ్చు శ్రీనివాస్, మాల రాజేష్, డోగిపర్తి సతీష్, ఇందుకూరి సాయి, దారా శ్రీనివాస్, బచ్చు వంశీలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎస్సై విజయలక్ష్మీ

### - మహిళా దినోత్సవం రోజున దళారి నుంచి

### మహిళా కూలీలకు డబ్బులు అందజేత

చంద్రుగొండ, మార్చి 6 - ప్రభాతవార్త:




చంద్రుగొండ మండలం అన్నారంతండా గ్రామానికి చెందిన సునీల్‌రాజ్ అనే దళారి వలస కూలీలకు కూలీ డబ్బులు ఇవ్వడం లేదని మధ్యప్రదేశ్‌కు చెందిన వలస కూలీలు ఆదివారం పోలీసులను ఆశ్రయించిన ఘటనపై సోమవారం వారానత పత్రికలో వచ్చిన శీర్షికకు స్థానిక ఎస్సై విజయలక్ష్మీ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. తన సిబ్బంది సహకారంతో దగ్గరుండి వలస కూలీలకు రావాల్సిన రెండు లక్షలకు పైగా డబ్బులను దళారి సునీల్‌రాజ్ నుంచి వారికి ఇప్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... మండలంలో దళారులు, రైతులు ఎవరైనా ఇతర రాష్ట్రాల నుంచి వలస కూలీలను మండలానికి రవాణా చేసే వారి ఆధార్ కార్డులను తప్పనిసరిగా పోలీస్ స్టేషన్‌లో అందజేయాలని పూర్తి సమాచారం వారి ఆధారాలను పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయాలని రైతులతో పాటు దళారులను హెచ్చరించారు. వలస కూలీలను తీసుకొచ్చిన వలస కూలీలకు అన్ని వసతులు కలినపంచాలని అన్నారు. వలస కూలీలు డబ్బులను ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసి పోలీస్ స్టేషన్‌ని ఆశ్రయించినట్లు ఫిర్యాదు వస్తే అందుకు బాధితులైన వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇదిలా ఉండగా మండలంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా జరుపుకుంటుండగా ఆ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై విజయలక్ష్మీ అంతర్జాతీయ దినోత్సవం రోజున వలస కూలీలకు డబ్బులు ఇప్పించి మానవత్వం చాటుకున్న ఎస్సైపై మండల ప్రజలు అభినందించారు.



## ప్రజావాణి రెవిన్యూ మేళా కార్యక్రమం

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 6, ప్రభాతవార్త :



ఖమ్మం కార్పొరేషన్ కార్యలయం నందు సోమవారం ప్రజావాణి, రెవిన్యూ మేళా కార్యక్రమాన్ని నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సుదభి నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల వృద్ధాప్య పెన్షన్ దారుల కొరకు ప్రత్యేక డ్రైవ్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం మున్సిపల్ కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది. ఆధార్ వివరాలు సరిగా లేనందున బ్యాంకు ఖాతాలో డబ్బు జమఅవ్వక ఇబ్బంది పడుతున్న వారికి ఏర్పాటుచేసి ప్రత్యేక డ్రైవ్‌ను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పరిశీలించారు. పెన్షన్ దారులు వారి యొక్క ఖాతాలో జమ కాని బ్యాంకర్స్ వివరాలను వెంటనే పొందుపరిచి వారికి ఖాతాలో నేరుగా జమ అయ్యే విధంగా చేయాలని ఇలాంటి సమస్యలు ఉన్నవారు ప్రత్యేక డ్రైవరు వినియోగించుకోవాలని పెన్షన్ దారులు వారి యొక్క బ్యాంకు వివరాలను అప్డేట్ చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో వారితోపాటు, సహాయ కమిషనర్ మల్లీశ్వరి, ఆర్ ఓ జి, శ్రీనివాస్ ఇంజనీరింగ్ సిబ్బంది, డిఆర్‌డిఎ, డిపిఎం రేవతి, ఎల్‌డిఎం, బ్యాంకు మేనేజర్ లు. విష్ణు, అనిత, రోజా తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 11వ వార్షిక వేడుకలు

ఆళ్లపల్లి ప్రభాతవార్త:




మండలంలో మర్కోడ గ్రామపంచాయతీలో అక్షర ఒకేషనల్ జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్ డైరెక్టర్ కీసరి రమేష్ ఆధ్వర్యంలో 11వ వార్షిక వేడుకలు విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. సోమవారం అక్షర జూనియర్ ఒకేషనల్ కాలేజీలో మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు, గిరిజనేతర విద్యార్థులు వృత్తి, విద్య కోర్సు ద్వారా కాలేజీ నుండి విద్యను అభ్యసించిన 100కు పైగా విద్యార్థులు ఉన్నత శిఖరాలకు అవకాశాలు పొందడం జరిగిందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి అవకాశాన్ని మండల పరిధిలో విద్యార్థులు అక్షర ఒకేషనల్ కాలేజీని సద్వినియోగం చేసుకోవానలి వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ లెక్చరర్, వైస్ ప్రిన్సిపాల్ ఈసం భాను, ప్రసాద్, బాలరాజ్, రమేష్, వాసం కరుణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వవిప్ రేగా

మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 6 :



ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సోమవారం మణుగూరు మండలంలో పర్యటించి పలువురు మృతుల కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన తొలుత సమితిసింగారం గ్రామంలో కోట సురేష్‌బాబు అనారోగ్యంతో మృతిచెందడంతో మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేగ్రామంలో మందవాను సంపత్‌కుమారి అనారోగ్యంతో మృతిచెందడంతో మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబసభ్యులను పరామర్శించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన ప్రభుత్వవిప్ రేగా

మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 6 :



ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం మణుగూరు మండలం చెరువుముందు సింగారం గ్రామానికి చెందిన ఇ.సూరయ్యకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.60వేల నగదు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ మండల, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తునికాకు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 6 :

తునికాకు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎంఎల్-ప్రజాపంథా) పార్టీ రాష్ట్రకమిటీ పిలుపులో భాగంగా సోమవారం మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. తునికాకు మోడెం నరికివేత పనులు వేగవంతం చేయాలని, 50ఆకుల కట్టకు రూ.5ల ధర నిర్ణయించాలని, 2017 నుంచి పెండింగ్ బోనస్‌లు కల్లాల్లోనే చెల్లించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేసినట్లు ఆపార్టీ మండల కార్యదర్శి ఎండీ.గౌస్ తెలిపారు. రామకృష్ణ, సునీత, నర్సింహులు, సారయ్య పాల్గొన్నారు.



# మణుగూరు మున్సిపాలిటీని గ్రామపంచాయతీలుగా మార్చాలి

### - సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బొల్లోజు అయోధ్యాచారి

మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 6 :




మణుగూరు మునిసిపాలిటీని గ్రామపంచాయతీలుగా మార్చాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 3, 4 తేదీలలో మణుగూరు మునిసిపాలిటీ పరిధిలో సీపీఐ ప్రజాపోరు యాత్రను నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజల నుంచి అనేక సమస్యలపై వినతులు అందాయన్నారు. మారుమూల మున్సిపాలిటీ గ్రామాలలో ఎస్సీ, ఎస్టీలు 80శాతం ఉన్నారని, అందరూ వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్నారని, మునిసిపాలిటీలో ఉండడం వలన ఉపాధిహామీ పనులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాయిగూడెం, కమలాపురం రెండు గ్రామాలను కలిపి ఒక పంచాయతీగా చేయాలన్నారు. అన్నారం, కొత్తకొండాపురం, బెస్తగూడెం మూడు గ్రామాలను కలిపి పంచాయతీగా, విఠల్‌రావునగర్, రాజుపేట, శేషగిరినగర్, మణుగూరు గాంధీబొమ్మసెంటర్, బాపనకుంట, శివలింగాపురం గ్రామాలను కలిపి మణుగూరు గ్రామపంచాయతీగా, భగత్‌సింగ్‌నగర్, గాంధీనగర్, లెనిన్‌నగర్, సుందరయ్యనగర్, ఆదర్శనగర్, బాలాజీనగర్, చేపలమార్కెట్ ఏరియాలను కలిపి బందారుగూడెం గ్రామపంచాయతీగా ఏర్పాటుచేస్తే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని, ఉపాధిహామీపనులు ఉంటాయని అన్నారు. మణుగూరు, బంగారుగూడెంలను మేజర్ గ్రామపంచాయతీలుగా చేయాలని ప్రజలు కోరుతున్నారన్నారు. ఈ విషయాలన్నింటినీ జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీల ద్వారా రాష్ట్రప్రభుత్వానికి తెలియజేయనున్నట్లు, మున్సిపాలిటీని పంచాయతీలుగా మార్చేందుకు అందరూ కృషిచేయాలని ప్రజల తరపున కోరనున్నట్లు ఆయన తెలిపారు. సరెడ్డి పుల్లారెడ్డి, జంగం మోహన్‌రావు, ఆర్.లక్ష్మీనారాయణ, అక్కి నర్సింహారావు, సోందె కుటుంబరావు, జక్కుల రాజబాబు, సర్వర్, తోట రమేష్, ఎస్వీ.నాయుడు పాల్గొన్నారు.

## ఈనెల 13 నుంచి మిషన్‌భగీరథ పంప్‌హౌస్ దగ్గర పూడిక, సిల్ట్ పనులు

### - రోజువిడిచి రోజు మంచినీరు సరఫరా

మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 6 :

ఈ నెల 13 నుంచి 29వ తేదీ వరకు అశ్వాపురం మండలం కుమ్మరిగూడెం వద్ద మిషన్‌భగీరథ పంప్‌హౌస్ వద్ద ఇసుక, సిల్ట్ పేరుకపోవడం వలన పూడికతీత, సిల్ట్ తొలగింపు పనులు నిర్వహించనున్నట్లు మణుగూరు సబ్‌డివిజన్ మిషన్‌భగీరథ గ్రిడ్ ఉపకార్యనిర్వాహక ఇంజనీరు మహేందర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13 నుంచి 29వరకు పనులు నిర్వహించటం వలన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని గ్రామాలకు రోజువిడిచి రోజు మిషన్‌భగీరథ నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన కోరారు.

## బొగ్గుగనులపై హోలీ సంబరాలు

మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 6 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని బొగ్గుగనులపై ఉద్యోగులు సోమవారం ముందస్తుగానే హోలీ సంబరాలు జరుపుకున్నారు. కొండాపురం భూగర్భగనిలో ఉద్యోగులు రంగులు జల్లుకొని హోలీ శుభా కాంక్షలు తెలుపుకున్నారు. టీబీజీకేఎస్ పిట్ సెక్రెటరీ నాగెల్లి వెంకటేశ్వర్లు, సురేష్, రంగయ్య, శివప్రసాద్, జహీర్, ప్రేమ్, శ్రీను, రత్నం, వెంకటేష్, ఫణి, రమేష్, పవన్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రూటు మార్చి గంజాయి అక్రమ రవాణా

### -పట్టుకున్న మణుగూరు పోలీసులు

మణుగూరు క్రైమ్,మార్చి 06 (ప్రభాతవార్త):

నిషేధిత గంజాయి రవాణాను మణుగూరు పోలీసులు డీఎస్పీ రఘవేంద్రరావు ఆదేశాల మేరకు సిఐ.ముత్యం రమేష్ ఆధ్వర్యంలో ఎస్సై రాజ్‌కుమార్ ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 60కేజీల గంజాయిని పట్టుకున్నారు. సోమవారం మండల పరిధిలోని తోగ్గుడెం సమ్మక్క సారక్క గుడి సమీపంలో పోలీసులు వాహనాలను తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో సీలేరు నుండి రూటు మార్చి మణుగూరు,వరంగల్ మీదుగా గంజాయి హైదరాబాద్‌కు వెళ్లేలా అక్రమార్కులు ప్లాన్ చేసుకున్నారు. ఆటోలో ఉన్న వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు ఆటోను తనిఖీ చేయగా ఆటోలో అక్రమంగా రవాణా చేస్తున్న 60 కేజీల గంజాయిని,ఆటోను స్వాదీనం చేసుకున్నారు. నిందితులు ఇద్దరిని అరెస్ట్ చేసి కేసు దర్యాప్తు చేస్తున్నాట్లు సిఐ తెలిపారు.

## విద్యావాలంటీర్‌ను నియమించిన జడ్పీటీసీ

### - వాలంటీర్‌కు సొంత ఖర్చులతో వేతనం అందజేత

### - జడ్పీటీసీకి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు, ఉపాధ్యాయులు

పినపాక, (ప్రభాతవార్త) :



విద్యార్థులకు వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో దుగ్గినేపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత కారణంగా వాలంటీర్‌ను జడ్పీటీసీ దామర్ల సుభద్రదేవి వాసుబాబును నియమించారు. వాలంటీర్‌కి సంబంధించి రెండు నెలల జీతం రూ.6వేలను సోమవారం అందజేశారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణలో భాగంగా విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అవసరమైన అల్పాహార ఖర్చులకు నిమిత్తం రూ.3వేలను అందజేశారు. వాలంటీర్‌ని నియమించి వేతనం అందించిన జడ్పీటీసీకి విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మలిపెద్ది సత్యవతి, ఎంపీటీసీ ఎగ్గడి ఉమాదేవీ, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పోకల రజపతిరావు, బూర్గంపహాడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బెల్లం సాంబశివరావు, సీనియర్ నాయకులు ఉగ్గే సమ్మయ్య, బత్తుల చినలక్ష్మీనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనురాధ, ప్రధానోపాధ్యాయుడు రవి, పిటి వీరన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## పాదయాత్రతో భద్రాద్రి రామయ్యకు గోటితలంబ్రాలు సమర్పించిన మహిళ భక్తులు

పినపాక (ప్రభాతవార్త):



మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన భక్తులు భద్రాచల రామయ్యకు గోటి తలంబ్రాలను పాదయాత్ర చేసి సమర్పించేందుకు సోమవారం బయలుదేరారు. ఈ సందర్భంగా స్థానిక ఏడూళ్ళ బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ నాగుల మీరా ఖాన్ పాదయాత్ర చేస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దగ్గరుండి పర్యవేక్షించారు. మల్లారం, జగ్గారం, ఏడూళ్ళ బయ్యారం గ్రామపంచాయతీ దుర్గమ్మ గుడి, సాయిబాబా గుడి సెంటర్ నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భద్రాచలం వరకు పాదయాత్ర నిర్వహించి గోటి తలంబ్రాలను సమర్పించేందుకు బయలుదేరారు.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యపై కలెక్టర్‌తో ఎమ్మెల్యే కందాళ చర్చలు

తిరుమలాయపాలెం, మార్చి 6, ప్రభాతవార్త : పాలేరు నియోజకవర్గంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించేందుకు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌తో సోమవారం సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు గాను, జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ కోరారు. నియోజకవర్గంలో పలు పెండింగ్ పనులను సమస్య పరిష్కరించేందుకు వెంటనే కృషి చేయాలని, అంతే విధంగా ఎప్పటినుండో పత్రిక రంగాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని జర్నలిస్టులంతా నిరుపేద కుటుంబాలకు చెందిన వారిని ప్రభుత్వ స్థలాల్లో ఇండ్ల స్థలాలు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాల, దానికి నా వంతు సాయం చేస్తానని కలెక్టర్ వీపీ గౌతమ్‌తో పాలేరు ఎమ్మెల్యే కందాళ



ఉపేందర్‌రెడ్డి చర్చించారు. ఈ విషయం తెలుసుకున్న జర్నలిస్టులంతా అంతేగాని ఎమ్మెల్యే కందాళను ప్రశంసిస్తున్నారు. ఆయన వెంట ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

# మహిళలు చట్టాలపై అవగాహన అలవర్చుకోవాలి

కామేపల్లి, మార్చి 6 ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశాల మేరకు లీగల్ సెల్ జడ్జి ఆధ్వర్యంలో కామేపల్లి మండల స్థాయిలో మహిళలకు మహిళా చట్టాలపై అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో అంగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా దినోత్స వ సందర్భంగా ఈ నెల 4 నుండి 11 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించే క్రమంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ 55మంది, 45మంది మహిళలు హాజరైయ్యారు. ఈ అంగాహనలో సీడీపీవో





ఎన్.దయామణి, లీగల్ సెల్ నుండి రామలక్ష్మీ, లలితలు హాజరై గృహహింస చట్టం, చైల్డ్ మ్యారేజ్, సమాజంతో పెరిగిన నేర ప్రవృత్తిలో మార్పు రావాలంటే మహిళల పాత్ర ఏమిటనే విషయాలపై అవగాహన కల్పించారు. మహిళలు



చట్టాలపై అవగాహన అలవర్చుకోవాలని కోరారు. అవసరమైన సమయంలో వినియోగించుకొని రక్షణ పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, డాక్టర్ ఎన్.చందన, ఏఎస్ఐ పి.రాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు, అంగన్‌వాడి టీచర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# హోలీ పండుగ విశిష్టత ఏంటి...?

బోనకల్, మార్చి 6, ప్రభాతవార్త : దేశమంతట అత్యంత వేడుకగా జరుపుకునే పండుగల్లో హోలీ పండుగ ఒకటి తెలుగు నెలల్లో చివరిది పాల్గుణ మాసం హోలీ పర్వదినం ప్రతి సంవత్సరం పాల్గుణ పౌర్ణమి రోజున జరుపుకుంటారు. చతుర్దశి నాడు కాముని దహనం జరిపి మరుసటిరోజు పాల్గుణ మాస పౌర్ణమి రోజు హోలీ పండుగను జరుపుకుంటారు. భారతదేశంలోనే కాకుండా వివిధ దేశాల్లో కాకుండా వివిధ దేశాల్లో కూడ వైభవంగా జరుపుకుంటారు. వసంత కాలంలో వచ్చే పండుగ కాబట్టి పూర్వం పండుగను 'వసంతోత్సవం' పేరిట జరుపుకునేవారు. దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగలలో హోలీ ఒకటి. హోలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనదని అర్థం. హిరణ్య కశ్యపుని సోదరి హోలిక ప్రహ్లాదుని చంపబోయి తాను దహనమైంది. ఆ రాక్షసి చనిపోయిన రోజును పురస్కరించుకుని హోలీ పండుగను నిర్వహిస్తారని కొందరంటారు.

ఇంకొందరు పాల్గుణ పౌర్ణమి నాడు కాముని పున్నమి పేరిట సంబురాలు జరుపుకుంటారు. సతివియోగంతో విరాగిలో మారిన పరమేశ్వరుడికి హిమవంతుని కుమార్తెగా జన్మించిన పార్వతితో వివాహం జరిపించాలని దేవతలు నిర్ణయించారు. దీంతో పార్వతీదేవిపై పరమశివుడి దృష్టి నిలిచేలా చేయమని మన్మథుని సాయం తీసుకున్నారు. మన్మథుడు శివుడి పైకి పూల బాణాన్ని ప్రయోగించి, తపోభంగం కలిగించాడు.





తపోభంగంతో తీవ్ర ఆగ్రహావేశాలకు లోనైన శివుడు మూడో కన్ను తెరిచి మన్మథున్ని భస్మం చేస్తాడు. అలా కోరికలు దహింపజేసిన రోజు కావడం వల్ల ఆ రోజు కామదహనం పేరుతో మన్మథుడి బొమ్మను గడ్డితో చేసి తగులబెడతారు. హోలీ వేడుకలు ప్రవాసభారతీయులు ఉన్న ప్రాంతాలలో హోలీ పండుగను ఘనంగా జరుపుకుంటారు. కారణాలు ఏవైనా రంగుల పండుగ హోలీ అంటే అందరికి ఎంతో ఉత్సాహం. చిన్న, పెద్ద అనే తారతమ్యం లేకుండా స్నేహితులు, బంధువులతో ఎంతో ఆనందంగా, ఉత్సాహంగా ఈ పండుగను జరుపుకుంటారు.

# విజయనగరంలో మండల వాసి మృతి

చండ్రుగొండ, మార్చి 6 - ప్రభాతవార్త: ఉపాధికోసం వెళ్లి మండల వాసి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందిన ఘటన విజయనగరం జిల్లాలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి... సత్యనారాయణపురం గ్రామానికి చెందిన గుంపెనపల్లి పాపయ్య, బుచ్చమ్మ దంపతుల చిన్న కుమారుడు గుంపెనపల్లి నరహరి (42) ఇదే మండలంలో బేతులబంజర గ్రామానికి చెందిన గుగులోత్ వాలు అనే ఎలక్ట్రీషియన్‌తో కలిసి పనుల కోసం ఏపీలోని విజయనగరం వెళ్లాడు. ఈ క్రమంలో బిల్డింగ్ పైన పడుకున్న నరహరి సోమవారం ఉదయం బిల్డింగ్ కింద చనిపోయి ఉండటాన్ని గమనించిన తోటి కార్మికులు కాంట్రాక్టర్‌కు



చెప్పారు. ఈ విషయంపై అక్కడ విజయనగరం పట్టణంలో పోలీసులకు గుగులోత్ వాలు ప్రమాదశాత్తు నిద్రలో బిల్డింగ్‌పై నుంచి పడి





చనిపోయినట్లు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఉపాధి కోసం వెళ్లిన నరహరి ప్రమాద శాత్తు చనిపోవడంతో సత్యనారాయణపురం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# ఇల్లెందు వార్త

## నాగేశ్వరరావు సేవలు మరువలేనివి



కామేపల్లి, మార్చి 6 ప్రభాతవార్త: కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామ కాంగ్రెస్ నాయకులు చిప్పలపల్లి నాగేశ్వరరావు 10వ,వర్ధంతిని గ్రామ కాంగ్రెస్ కమిటీ,వారి కుటుంబ సభ్యులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. బాధిత కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు, నాగేశ్వరరావు కుమారులు రామకృష్ణ, లక్ష్మీ నారాయణ, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పాల్గొని నివాళులు అర్పించారు.

## రవన్న వర్ధంతి సభను జయప్రదం చేయండి



కామేపల్లి, మార్చి 6 ప్రభాతవార్త : సుదీర్ఘకాలం సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసి అమరుడైన రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 7వ,వర్ధంతి సందర్భంగా ఈ నెల 10న హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే ఫాసిజం ప్రమాదంలో భారతదేశం పై స్మారకోపన్యాసాల సభను జయప్రదం చేయాలని ముద్రించిన వాల్ పోస్టర్లను కామేపల్లి మండల కేంద్రంలో, కొత్తలింగాల గ్రామంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఎన్‌వి రాకేష్ మాట్లాడుతూ రవన్న వర్ధంతి సందర్భంగా ఈ నెల 10న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే స్మారకోపన్యాసాలు ఉంటుందన్నారు. మేధావులు, ప్రజలు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా నాయకులు చల్లరాజు, సర్వయ్య, కిషన్, రాంబాబు, యాకోబు, రాము, రాజేష్, వీరయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోజు విడిచి రోజు మిషన్ భగీరథ నీటి సరఫరా

### గ్రిడ్ ఏఈఈ ఎం.చిరంజీవి

కామేపల్లి, మార్చి 6 ప్రభాతవార్త: పంచాయితీల్లో త్రాగునీటి సరఫరాపై ప్రత్యామ్నాయ చర్యలను చేపట్టాలని మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈఈ ఎం.చిరంజీవి సోమవారం ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిని కోరారు. అశ్వాపురం మండలం కుమ్మరిగూడెం దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద గల మిషన్ భగీరథ పంప్‌హౌజ్‌లో ఇసుక,సిల్ట్ పేరుకుపోవడం వలన పంపింగ్‌కు తరచుగా అంతరాయం కలుగుతుందని ఈ నేపథ్యంలో పూడిక, సిల్ట్ ను ఈ నెల 13 నుండి 29 వరకు తీయడం జరుగుతుందని తెలిపారు. అన్ని గ్రామాలకు రోజు విడిచి రోజు మిషన్ భగీరథ వాటర్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ముందస్తుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. ప్రకటించిన తేదీలలో మార్పులు, చేర్పులు జరిగే అవకాశం కూడా ఉంటుందన్నారు. ఈ విషయాన్ని గమనించి ప్రజా ప్రతినిధులు, ప్రజలు, అధికారులు, ఉద్యోగులు సహకరించాలని ఆయన కోరారు.

# సీతారాములకు గోటి తలంబ్రాలు

**దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :** భద్రాచలంలోని సీతారామచంద్రుల వారి కళ్యాణమహోత్స వానికి పట్టణానికి చెందిన శ్రీ సీతారామచంద్ర భక్త కమిటీ ఆధ్వర్యంలో ఆరు లక్షల పదహారువేల గోటి తలంబ్రాలను అందజేయనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు సోమవారం భక్తులు గోటితో సేకరించిన తలంబ్రాలను అత్యంత భక్తి శ్రద్ధలతో , శ్రీ హనుమాన్ భక్త చాలీసా పఠనానంతరం పూజలు గావించి వాటిని కలిపారు. నేడు భద్రాచలం లోని సీతారామ ఆలయంలో స్వామి వారికి సమర్పించడం తో ఈ కార్యక్రమం ముగుస్తుందని కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి ఏటా ధనుర్మాసంలో వచ్చే ముక్కోటి ఏకాదశి



నాడు తొలి పంటను సేకరించి వాటితోనే గోటి తలంబ్రాలను వలచడం ప్రారంభిస్తారు. అలాగ కొంతమంది భక్తులు వారి ఇళ్ళవద్దనే జైశ్రీరామ్ అంటూ నామస్మరణ చేస్తూ అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడతారు. కోరిన కోర్కెలు తీర్చే సీతారాముల వారికి గోటి



తలంబ్రాలు అందజేయడం వలన పెళ్ళికాని వారికి కళ్యాణ యోగం సిద్దిస్తుందని భక్తుల నమ్మకం. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మురహరి గంగాభవాని, సత్యవతి, సరస్వతి, విజయ, కుమారి, కుసుమాంబ, నాగదుర్గ, భవాని, పైడి నాగమణి, పోతినేని రాధ, రాచూరు మహాలక్ష్మీ, గుత్తి సీతా మహాలక్ష్మీ, రమణి, తదితరులు ఉన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :** స్థానిక మండల పరిదిలోని రైతువేదికలో సిడిపివో జ్యోతి ఆధ్వర్యంలో సోమవారం పలువురు సీనియర్ మహిళలను శాలువాలతో గౌరవంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిడిపివో జ్యోతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని కోరారు. మానవ పుట్టుక మొదలుకొని చివరి వరకు ప్రతి విలువైన సందర్భంలో మహిళల ప్రాముఖ్యత ఎంతగానో ఉంటుందని అన్నారు. అటువంటి మహిళలు నేడు ఎన్నో అరాచకాలకు గురై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మార్చి 8 వ తేదీన పట్టణంలో ఐసిడియస్



ప్రాజెక్టు పరిదిలో వైభవంగా నిర్వహించ తలపెట్టినట్లు ఆమె తెలిపారు. మహిళలకు సాధారణంగా ఉండే బాధ్యతలతో పాటుగా కొన్ని మౌలిక పరమైన హక్కులను కూడా కలిగి ఉంటారని కొంతమందికే అవగాహన ఉంది. పాఠశాలల స్థాయిలోనే వారికి రక్షణ గురించి ఎప్పటికప్పుడు అంగన్‌వాడీ సిబ్బంది ప్రత్యేక శిక్షణలు ఇస్తున్నారని అన్నారు. అనంతరం యంపిపి సోయం ప్రసాద్ మాట్లాడుతూ నిరక్షరాస్యులైన మహిళలకు కూడా చట్టాలపట్ల అవగాహన కల్పించాలని, అదే విధంగా మహిళలు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యల పట్ల భద్రత కల్పించేలా వివిధ రంగాలలో ఉన్న మహిళా ఉద్యోగులు, రాజకీయ నాయకురాలు తదితరులు వారికి చేయూత నందించాలని కోరారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, వైస్ యంపిపి దారా మల్లిఖార్జునరావు, సీనియర్ నాయకులు దొడ్డాకుల రాజేశ్వరరావు, యంఇవో కె.లక్ష్మీ, సూపర్‌వైజర్ లు శ్రీదేవి, సలమ్మ, హైమావతి, రఘుపతి, మేరీ, నాగమణి, సామ్రాజ్యం అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు..

# టీబీ రోగులకు అండగా హెటిరో ఫౌండేషన్

**కల్లూరు, మార్చి 06, ప్రభాతవార్త** టీబీ పేషెంట్లకు అండగా బండి పార్థసారథిరెడ్డి న్యూట్రీషన్ కిట్లు టిబి పేషెంట్లలో మనోధైర్యం నింపటానికి వారికి ఫుడ్ బాస్కెట్ అందిస్తు న్నారు. ఈ ఫుడ్ బాస్కెట్‌లో మంచి నూనె, కందిపప్పు, బెల్లం, రైస్, ఇడ్లీ రవ్వ, పల్లీలు, గోధుమ పిండి, మిల్క్ పౌడర్ కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నవ్యకాంత్ చేతుల మీదుగా వారికి న్యూట్రీషన్ ఏకిట్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవ్యకాంత్ మాట్లాడుతూ టీబీ వ్యాధిగ్రస్తులకు రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి అందిస్తున్న



న్యూట్రిషన్ ఫుడ్ బాస్కెట్ పేషెంట్లకు ఎంతగానో ఉపయోగపడుతుందని, దీనిని పేషెంట్లు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే టీబీ పేషెంట్లు కాంటాక్ట్ పర్సన్స్‌ని కూడా స్క్రీనింగ్ చేసి వారికి ఎలాంటి లక్షణాలు లేకపోతే వారిలో టిబి ఇన్ఫెక్షన్ గుర్తించడానికి ఐజీఆర్ఏ, టిబి గోల్డ్ టెస్ట్ కొరకు మన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రక్త నమూనాలను తీసుకోవడం జరుగుతుందని వాటిని టీ హబ్ వెహికల్ ద్వారా ఖమ్మం పంపిస్తున్నామని ఎవరికైనా ఇన్ఫెక్షన్ ఉన్నట్లైతే వారికి ఆరు నెలల పాటు టిబి ప్రివెంట్ థెరపి కింద మందులు అందిస్తున్నామని ఈ మందులు పూర్తిగా పరీక్షలు పూర్తి ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రేవతి, టిబి సూపర్‌వైజర్ సురేష్, ఫార్మసిస్ట్, స్టాఫ్ నర్స్ ల్యాబ్ టెక్నీషియన్ తదితరులు పాల్గొన్నారు.

## వెదురు వేలం ద్వారా రూ.48లక్షలు ప్రభుత్వానికి ఆదాయం

**సత్తుపల్లి, ప్రభాతవార్త :**



సత్తుపల్లి అటవీ ఫారెస్టు డివిజన్‌లోని కల్లూరు, తల్లాడ, తదితర గుట్టల్లో సహజ సిద్ధంగా పెరుగుతున్నటువంటి వెదురు బాంబో ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. ఫారెస్టు డివిజన్ పరిధిలోని లంకాలం కణిగిరి, ఫారెస్టు బ్లాకుల్లోని గుట్టల మీద సహజ సిద్ధంగా పెరుగుతున్నటువంటి వెదురు ద్వారా ప్రభుత్వానికి ఇప్పటివరకు రూ.48లక్షలఆదాయం సమకూరినట్లు ఫారెస్టు డివిజనల్ అధికారి వి.మంజుల తెలిపారు. ఈ డివిజన్‌లో గుట్టల మీద సేకరించినటువంటి బాంబో తల్లాడ రేంజ్ ఏన్కూరు బాంబో డిపోలో ఉంచినటువంటి వెదురును సోమవారం వేలం వేయగా రూ.17,09,300లు ప్రభుత్వానికి ఆదాయం సమకూరిందని ఇప్పటివరకు ఈ డిపోలో నాలుగు సార్లు వేలం నిర్వహించగా వేలం ద్వారా 90వేల 3వందల బొగ్గులు వేలంపాట ద్వారా అమ్మగా ప్రభుత్వానికి రూ.48లక్షల80వేలు ఆదాయం సమకూరినట్లు తెలిపారు. ఈ వేలం పాటలో తల్లాడ రేంజర్ కె.అరవింద్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బి.శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.

## టీబీ రోగులు పౌష్టికాహారం తీసుకోవాలి

**కామేపల్లి, మార్చి 6 ప్రభాతవార్త:**



క్షయ రోగులు క్రమం తప్పకుండా ప్రభుత్వం ఉచితంగా అందించిన నాణ్యమైన విలువైన మందులను క్రమం తప్పకుండా వాడాలని డాక్టర్ నెల్లూరి చందన కోరారు. కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా రోగులకు పౌష్టికాహారం కిట్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ పార్థసారధి సహకారంతో క్షయ మిత్ర ద్వారా క్షయరోగులకు పౌష్టికాహార సహాయం అందజేశారు. ప్రభుత్వ వైద్య సేవలను, మందులను రోగులు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండి ఆనందంగా జీవించాలని కోరారు. క్రమం తప్పకుండా మందులను వాడితే క్షయ వ్యాధి పూర్తిగా తగ్గిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## నేటి నుండి ఏకుల అమ్మవారి జాతర

**దమ్మపేట, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని మొద్దులగూడెంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ ఏకుల పోతమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవ వేడుకలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. మూడు రోజుల పాటు జరుగు జాతర వేడులకు గాను ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. ప్రతి రోజు అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలతో పాటు అమ్మవారి సన్నిధిలో ప్రతి రోజు ఉదయం అన్నదాన కార్యక్రమం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు



**దమ్మపేట, మార్చి 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్లారం రైతు వేదిక వద్ద ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ మహిళలు హక్కులు, చట్టాలు వాటి పనితీరు గురించి వివరించారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా పలువురిని శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, నాయకులు దొడ్డాకుల రాజేశ్వరరావు, ఎంఇఒ లక్ష్మి, మహిళ మండలి నాయకులు బేగం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి, సలమ్మ, హైమావతి, రఘుపతి, మేరి, నాగమణి, సామ్రాజ్యం, అంగన్ వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిసి గర్జన మహాసభ జయప్రదం చేయాలి



**అశ్వారావుపేట అర్బన్, మార్చి 6 ప్రభాతవార్త:** ఈనెల 10వ తేదీన సత్తుపల్లిలో జరుగు బిసి గర్జన మహాసభను జయప్రదం చేయాలని బిసి సంక్షేమ సంఘ నాయకులు కోరారు. సోమవారం నాయకులు మాట్లాడుతూ సత్తుపల్లిలోని సిద్దారం రోడ్‌లో గల లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్‌లో జరుగు సభకు బిసి సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య వస్తున్నారని అన్నారు. సభకు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వీరంకి నాగసుబ్బారావు, తాళం సూరిబాబు, ఆరేపల్లి రాంబాబు, సాంబశివరావు, గట్ల వీరకాంతారావు, గాడిచర్ల శ్రీను, బుచ్చిబాబు, యలబాక శ్రీనివాసరావు, బాబూరావు, రమణ, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర

**కల్లూరు, మార్చి 06, ప్రభాతవార్త** మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామ సర్పంచ్ గొల్లమందల ప్రసాద్‌ను సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, యూత్, గ్రామ శాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలు చెల్లించాలని ఎంపిడివో కార్యాలయం ముందు ధర్నా

### -ఆరునెలలుగా వేతనాలు లేక పంచాయతీ సిబ్బంది ఇక్కట్లు

*కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 6*

సింగరేణి మండలంలో వివిధ పంచాయతీల్లో పనిచేస్తున్న గ్రామ మల్టీపర్పస్ వర్కర్లు వేతనాలు చెల్లించాలని కోరుతూ సోమవారం ఎంపిడివో కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో సిబ్బంది ధర్నా నిర్వహించారు. గత 6 నెలలుగా పంచాయతీలలో వేతనాలు లేక సిబ్బంది నానా



ఇబ్బందులు పడుతున్నారని నిరసన తెలుపుతూ నినాదాలు చేసి మండల అభివృద్ధి చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా సంఘ నేతలు మాట్లాడుతూ గత ఏడాది అక్టోబర్ నెల నుండి వేతనాల చెల్లింపులో జాప్యం జరుగుతుండటంతో సిబ్బంది కుటుంబాలు ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. ప్రస్తుతం పంచాయతీలకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిన సమాచారం ఉందని తక్షణమే సిబ్బందికి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కొండబోయన నాగేశ్వరరావు, నరేందర్, సంఘ నేతలు హుస్సేన్, భాస్కర్, రమేష్,క్రాంతికిరణ్, రాంబాయి, సుక్య, చిన్న, రాజు, యాదగిరి, తిరుపయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో డిప్యూటేషన్ అయిపోయిన కదలని యుడిసి

### మున్సిపాలిటీపై అంత మమకారమెందుకో?
### ఆయనపై ఇప్పటికే పలు ఆరోపణలు

*వైరా, మార్చి06,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీలో యుడిసిగా విధులు నిర్వహిస్తున్న చిట్లూరి శ్రీనివాసరావు సత్తుపల్లి నుండి డిపిటేషన్‌పై వైరా మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్నాడు. వైరా మున్సిపాలిటీకి వచ్చిన డిపిటేషన్ కాలం కూడా అయిపోయింది. అయినా కూడా శ్రీనివాసరావు వైరా మున్సిపాలిటీని వీడకుండా ఇక్కడే విధులు నిర్వహిస్తున్నాడు. డిపిటేషన్ అయిపోయిన తర్వాత ఆ అధికారి ఎందుకు బదిలీ కావడం లేదు. ఆయన ఇక్కడే ఉండటానికి కారణమేమిటి? ఇప్పటికే అతనిపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో శ్రీనివాసరావును ఇక్కడ విధులు నిర్వహించవద్దని అప్పట్లో కొంతమంది



పాలకవర్గం సభ్యులు ఆయనపై ఫిర్యాదు చేసిన సందర్భాలు లేకపోలేదు. మున్సిపాలిటీలో తాను ఓ సామ్రాజ్యాన్ని నడిపిస్తున్నాడని, ఎలాంటి పనులైనా చేస్తాడనే ఆరోపణలు కూడా లేకపోలేదు. ఇటీవల వైరా మున్సిపాలిటీలో సెల్ఫ్ ఎసెస్మెంట్‌పై అవినీతి ఆరోపణలు జరిగాయని కౌన్సిలర్‌లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. శ్రీనివాసరావుపై ఇప్పటికే పలువురు కౌన్సిలర్‌లు కూడా ఆగ్రహంగా ఉన్నారు. గతంలో పనిచేసిన కౌన్సిలర్‌లు శ్రీనివాసరావు పనితీరరు పట్ల హెచ్చరించిన సందర్భాలు లేకపోలేదు. డిపిటేషన్ అయినపోయిన తర్వాత వైరా మున్సిపాలిటీని వీడకుండా ఇక్కడే ఉంటున్నాడంటే ఒక్కసారి ఆలోచించాలి. వరంగల్‌లోని ఆర్‌డిఎంఎస్ అధికారులు తనకు సపోర్ట్ ఉన్నారని, తన డిపిటేషన్ అయిపోయిన ఇక్కడే పనిచేయవచ్చని, తనను ఎవరు ఏమి చేయలేరని, డిపిటేషన్ అయిపోయిన కుర్చీని మాత్రం వదలడం లేదు. ఇటీవల కాలంలో శ్రీనివాసరావు వ్యవహారశైలిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారని ఆరోపణలు లేకపోలేదు. ఈ క్రమంలోనే శ్రీనివాసరావు డిపిటేషన్ అయిపోయినా కూడా ఎందుకు వైరా మున్సిపాలిటీని వీడటం లేదు. జిల్లా కలెక్టర్ శ్రీనివాసరావు డిపిటేషన్‌పై దృష్టి సారించి సెల్ఫ్ఎసెస్మెంట్‌లపై విచారణ జరిపించాలని పలువురు ప్రజలు, పాలకమండలి సభ్యులు కోరుకుంటున్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



*వైరారూరల్, మార్చి06,ప్రభాతవార్త:*

వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మ పంచాయతీ కార్యదర్శి ఆర్.భారతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ అమ్మిక రామారావు, ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణతో కలిసి పంచాయతీ పాలకవర్గ మహిళా సభ్యులను వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారిని గ్రామ కార్యదర్శి భారతి శాలువా కప్పి మహిళా దినోత్సవం షీల్డ్ అందజేసి ఘనంగా సన్మానించారు. సభ్యులు కొనకాల వెంకటేశ్వర్లు, బొల్లం సుజాత, బాలబోయిన స్వరాజ్యలక్ష్మి, మాదాసు కల్పన, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లు సువర్ణలత, గ్రామదీపిక విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ మంజుల, రేషన్ డీలర్ కృష్ణవేణి, ఏఎన్‌ఎంలు ఆదిలక్ష్మి, కవిత, ఆశా వర్కర్ కృష్ణవేణి, రాజేశ్వరి, దివ్యలక్ష్మిలను ఘనంగా సత్కరించారు.

## అంగన్‌వాడీలో ఆరోగ్య లక్ష్మీపై అవగాహన

*వైరారూరల్, మార్చి06,ప్రభాతవార్త:*



గర్భిణీ స్త్రీలు టీకాలు తప్పని సరిగా తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ షేక్ బీజాన్‌బీ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొండకొడిమ గ్రామ అంగన్‌వాడీ2 టీచచర్ సిహెచ్.సునీత ఆధ్వర్యంలో ఆరోగ్యలక్ష్మీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు టీకాలు, పిల్లల బరువులు, ఎత్తులపై తల్లులకు అవగాహన కల్పించి తక్కువ బరువు ఉన్న పిల్లల పట్ల శ్రద్ధ తీసుకోవాలని తల్లులకు సూచించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాల్లో భాగంగా మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొంతెబోయిన శ్రీనివాసరావు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్‌లు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



*వైరా, మార్చి06,ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఎరువుల దుకాణాల్లో కులాల పేరు నమోదు చేయడాన్ని నిరసిస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక రింగు రోడ్డు వద్ద ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఎరువులు తీసుకోవడానికి వెళ్లిన రైతుల కులాలు నమోదు చేయాలని కేంద్రం ఆదేశాలను వెంటనే రద్దు చేయాలని, రైతులను ఆగ్రహానికి గురి చేస్తుందన్నారు. ఇలా నమోదు చేయడం రైతుల సబ్సిడీపై ప్రమాదం చూపుతుందని, దేశవ్యాప్తంగా 2.60లక్షల పివోఎస్ పరికరాలు ఇన్‌స్టాల్ చేశారని, ఎక్కడైనా రైతుల ఎరువుల కోసం కులాలు నమోదు చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తోట నాగేశ్వరరావు, యనమద్ది రామక్రిష్ణ, పారుపల్లి క్రిష్ణారావు, వడ్లమూడి మధు, సుంకర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేరుపల్లిలో కంటివెలుగు శిబిరం ప్రారంభం

*కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 6*

సింగరేణి మండలం పేరుపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం కంటివెలుగు వైద్యశిబిరాన్ని జడ్పిటిసి వాంకుడోతు జగన్, వైస్ఎంపిప రావూరి శ్రీనివాసరావు, సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావులు ప్రారంభించారు. ఈ శిబిరంలో 145 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 30 మందికి కళ్లజోళ్లను అందజేసారు. మరో ఆరుగురికి శస్త్ర చికిత్సలకు రిఫర్ చేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి సమస్యలు ఎదుర్కొంటున్న వారికి అవసరమైతే శస్త్ర చికిత్సలతో పాటు ఉచితంగా మందులను అందజేస్తారన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నిరంజన్, వైద్యాదికారి భూక్యా సురేష్, తదితరులు పాల్గొన్నారు




## సంపూర్ణ ఆరోగ్యం కోసం వ్యాయామం చేయాలి



*కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 6*

ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా సింగరేణి మండలం పేరుపల్లి పంచాయతీ కార్యాలయం ముందు సోమవారం ఎఎన్ఎంల పర్యవేక్షణలో చిన్నపిల్లలకు ఆరోగ్యానికి వ్యాయామం ప్రాముఖ్యత గురించి తెలిపారు. విద్యార్డులకు సైకిల వినియోగించటం వల్ల జరిగే ప్రయోజనాలను వివరించారు ఈ సందర్భంగా వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణకు ప్రతి రోజు దినచర్యల్లో వ్యాయామం చేపట్టాలన్నారు. ఆటలలో పాల్గొంటూ నడక దినచర్యలో అలవాటుచేసుకోవాలన్నారు. నేటి సమాజంలో మహిళలు పురుషులతోపాటు సమానంగా వివిధ రంగాల్లో రాణిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం నాగమణి, ఎంఎల్‌హెచ్‌పి మాధవి, రాంబాయి, బుచ్చమ్మ, సైదమ్మ, పి రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## సిలిండర్ కొనలేము..కట్టెలపొయ్యిలే దిక్కు



*కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 6*

కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన గ్యాస్ ధరలతో సిలిండర్ కొనలేమని కట్టెలపొయ్యే తమకు దిక్కు అని ఐద్వా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ అన్నారు. సింగరేణి మండలం గాంధీనగరంలో ఐద్వా ఆధ్వర్యంలో పెరిగిన ధరలకు నిరసనగా రహదారి మార్గంపై కట్టెలతో వంట చేసి తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత గా ్యస ధరలు విపరీతంగా పెంచి నిరుపేద బలహీనవర్గాలపై పెనుభారాన్ని మోపాయని ఆరోపించాయి. చౌక దుకాణాల్లో కేవలం బియ్యం ఇస్తూ నిత్యావసర వస్తువులపై సబ్సిడిని నిలిపివేసారని అన్నారు. పేదల వ్యతిరేక విదానాలను ఎండగట్టాలన్నారు. అచ్చేదిన్ బారత వెలుగుతుందంటూ ప్రదాని మోడీ మహిళలతో కట్టెలపొయ్యి వెలిగించి కన్నీరు పెట్టిస్తున్నారన్నారు. పెంచిన ధరలు తగ్గించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కె ఉమావతి, ఈసం లక్ష్మీ, సతీమ్మ, జగ్గమ్మ, వసంత, జ్యోతి పాల్గొన్నారు.

## సద్దుమణిగిన స్థల సేకరణ వివాదం

*కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 6*

కారేపల్లి బస్టాండ సెంటర్‌లో డోలమైట్ మైన్స్ సహకారంతో ఏర్పాటుచేయనున్న పబ్లిక్ టాయిలెట్ల స్థలానికి సంబందించి సోమవారం స్తల వివాదం పరిష్కరించారు. ప్రభుత్వ భూమిలో మరుగుదొడ్ల ఏర్పాటుకు పనులు ప్రారంభించగా ఆదెర్ల రాములు , కుటుంబసభ్యులు అడ్డుకున్నారు. ఈ స్తలం మాదేనని పనులు నిలిపివేయగా ఎంపిడివో చంద్రశేఖర్, ఎంపివో రాజారావు, ఆర్ఐ నరసింహారావు, ఎస్ఐ రామారావుల ఆధ్వర్యంలో సర్వేయర్‌చే సర్వే చేసి ప్రభుత్వ స్థలమని నిర్ధారించి హద్దులు ఏర్పాటుచేసారు. విశాఖ స్టీల్‌ప్లాంటు అనుబంధ సంస్త డోలమైట్ మైన్స్ సహకారంతో ఏడున్నర లక్షల రూపాయలతో పబ్లిక్ టాయలెట్స్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ప్రజా ఉపయోగం కోసం త్వరితగతిన టాయిలెట్ల నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, పంచాయతీ కార్యదర్శి వెంకటలక్ష్మీ, వార్డు సభ్యులు గౌసుద్దీన్, పంచాయతీ , రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి పట్టణ అభివృద్ధికి రూ. 100 కోట్లు

**- నేడు కందుకూరుకు భారీ మోటార్ సైకిళ్ల ర్యాలీ -ర్యాలీకి పాల్గొననున్న ఎంపీలు పార్థసారథిరెడ్డి, రవిచంద్ర**



*సత్తుపల్లి,మార్చి 06, ప్రభాతవార్త:* సత్తుపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌లు రూ. 100 కోట్లు మంజూరు చేశారని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన్నముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 30 కోట్లు,మున్సిపల్ మంత్రి కేటీఆర్ రూ. 30 కోట్లు, సింగరేణి నుంచి మరో రూ. 40 కోట్లతో సత్తుపల్లి పట్టణాన్ని రూ. 100 కోట్లతో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు . వేంసూరు మండలం, కందుకూరు గ్రామంలో పురాతన దేవాలయం అయిన శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఒంగోలు జాతి ఎద్దుల బండి లాగుడు పోటీలు, మరియు వాలీ బాల్ పోటీలను నిర్వాహకులు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. మంగళవారం క్రీడా ప్రాంగణం వద్దకు సత్తుపల్లి నుంచి పెద్ద ఎత్తున భారీ మోటార్ సైకిళ్లు, కార్లతో ర్యాలీగా వెళ్లడానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే సండ్ర తెలిపారు. ఈ ర్యాలీకి అగ్ర భాగాన హెటిరో డ్రగ్ అధినేత, సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, టిటిడి కమిటీ సభ్యులు, రాజ్య సభ్యులు డా. బండి పార్థసారథిరెడ్డి, మరో రాజ్య సభ సభ్యులు వద్ది రాజు రవి చంద్రలు హాజరవుతున్నారని ఈ ర్యాలీకి పెద్ద ఎ త్తున పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి సీఎం కేసీఆర్ రూ. 50 కోట్లు ఎస్‌టిఎఫ్ నిధులు మంజూరుచేశారని, అదే విధంగా ఖమ్మం బహిరంగ సభలో సత్తుపల్లి మున్సిపాలిటికి రూ. 30 కోట్లు, తల్లాడ, కల్లూరు మేజర్ పంచాయతీలకు రూ. 10 కోట్లు చొప్పున మంజూరు చేస్తూ ప్రభుత్వం విడుదల చేసిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర అన్నారు. దేశంలో అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని, మూడవ సారికూడా సీఎం కేసీఆర్ గద్దె నెక్కడం ఖాయమని, దీనిని ఆపడం ఎవరి తరం కాదని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ఈనెల 20వ తేదీ లోపు ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావుచే కల్లూరు, పెనుబల్లి ప్రభుత్వ ఆస్పత్రుల శంకుస్థాపనలు చేయడానికి హాజరువుతున్నారని అన్నారు. నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధి కోసం స త్తుపల్లి లోని హనుమానగర్ ఆంజనేయస్వామి ఆలయం, కల్లూరు మండలంలోని పుల్లయ్య బంజర్ శివాలయం, తాళ్లూరి వెంకటాపురం, నీలాద్రీశ్వర స్వామి ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం సహకారం అందిస్తుందని అన్నారు. సత్తుపల్లి పట్టణంలో రూ. 2 కోట్లతో మరియు కల్లూరులో రూ. 75 లక్షలు, పట్టణంలో రూ. 75 లక్షలతో షాదీఖానాల నూతనంగా నిర్మాణాలు చేపట్టనున్నట్లు, అలాగే సత్తుపల్లి అంబేద్కర్ భవనం, రూ. 5కోట్లతో నూతనంగా స్టేడియం నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే సండ్ర వెంట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్ పర్సన్‌తోట సుజాలరాణి, సొసైటీ చైర్మన్ చల్లగుళ్ల కృష్ణయ్య, ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు,ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణ, పట్టణ అద్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు, బిఆర్‌ఎస్ పట్టణ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, వీరపనేని రాధిక బాబి, గ్రాండ్ మౌలాలీ, పవణ్, రాంబాబు, షేక్. చాంద్‌పాషా, అనీల్, సర్పంచ్‌లు తుమ్మూరు సరస్వతి దామోదర్ రెడ్డి, ఉప సర్పంచ్ కాలినేని వెంకటేశ్వరరావు, మందపాటి శ్రీనివాసరెడ్డి, పాకాలపాటి శ్రీనివాస్‌రావు, ఒగ్గు శ్రీనివాసరెడ్డి తదితర సర్పంచ్‌లు, ఎంపిటిసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి : సీనియర్ సివిల్ జడ్జి అరుణ కుమారి



*సత్తుపల్లి,మార్చి 06, ప్రభాతవార్త:* మహిళలు అన్ని రంగాలలో ముందుంటూ మహిళా శక్తిగా ఎదగాలని సత్తుపల్లి సీనియర్ సివిల్ జడ్జి అరుణ కుమారి అన్నారు. సోమవారం సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఆడ పిల్లలు చదువుకొని చట్టాలు పట్ల అవగాహన కలిగి ఉండాలని ప్రతి ఇంటి నుంచి మహిళలకు గౌరవం లభించాలన్నారు. మహిళలు తమను తాము రక్షించుకునే విధంగా ధైర్యమనే కవచాన్ని ఏర్పాటు చేసుకోవాలని జడ్జి అరుణ కుమారి సూచించారు. మహిళా దినోత్సవం సందర్భంగా డిపోలో మహిళలకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా పీకె సాధించిన ముగ్గురు కండక్లరు పి వరలక్ష్మి, ఎ. రేణుక, శ్రీదేవిలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. 15 సంవత్సరాల పాటు ఆర్టీసీలో ప్రయాణించి కమ్యూటర్స్ జయలక్ష్మి, శారద, సునితలను ఈ సందర్భంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ, ఆఫీస్ సూపరిండెంట్ జయరాజు, వెంకట నారాయణ, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

### పొంగులేటి వెంటే నడుస్తాం: అన్నారుగూడెం ఎంపిటిసి



*తల్లాడ, మార్చి 06, ప్రభాతవార్త* అన్నారుగూడెం ఎంపిటిసి గోవిందు విజయమ్మ సోమవారం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డిను కలిసి మీ వెంటే నడుస్తానని వెల్లడించడంతో శాలువాతో సత్కరించారు. నారాయణపురంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో గోవిందు విజయమ్మతో పాటు భర్త శ్రీనివాసరావు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కలిసి సంఘీబావం తెలిపినట్లు పొంగులేటి అనుచరులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, నారపోగు వెంకట్, పొన్నం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

### కృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించిన జట్పీటీసీ



*తల్లాడ, మార్చి 06, ప్రభాతవార్త* ముద్దునూరు గ్రామపంచాయితీ పరిధిలోని రంగాపురం గ్రామానికి చెందిన కిలారి వెంకటేశ్వరరావు తండ్రి కృష్ణయ్య ఇటీవల మృతిచెందారు. సోమవారం జరిగిన ఆయన దశదిన కర్మలో జట్పీటీసీ దిరిశాల ప్రమీల హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కలకొడిమ ఎంపిటిసి ఆదూరి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ జోనల్ చైర్మన్ దిరిశాల దాసూరావు, కట్టా రాము, భూపతిరావు, రైతు సమన్వయ నాయకులు కిలారి ప్రసాద్, కట్టా రవి పాల్గొన్నారు.

## తల్లాడ మండలంలో సంభాని పర్యటన

*తల్లాడ, మార్చి 06, ప్రభాతవార్త* మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ సోమవారం హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమం 12వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా నూతనకల్, మిట్టపల్లి, లక్ష్మీపురం, రామానుజవరం గ్రామాల్లో ప్రజల నుండి సమస్యలు తెలుసుకుని రాహుల్‌గాంధి సందేశ పత్రాన్ని ప్రజలకు అందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీలు పడి ధరలు పెంచి, సామాన్య మానవుడి నడ్డి విరుస్తున్నారని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, దగ్గుల నాగిరెడ్డి, చిత్తలూరి రమేష్, కటికి కిరణ్‌కుమార్, ఎర్రి కృష్ణారావు, రవీంద్ర, షేక్ జమాల్, కటికి కాంతారావు, కృష్ణ, కెవి. నాయుడు, ముvvా రోశయ్య, కెవి తదితరులు పాల్గొన్నారు.




## సాగర్ నీళ్లను వారబంధి లేకుండా ఇవ్వాలి

*పెనుబల్లి రూరల్, 07, ప్రభాతవార్త:* సాగర్ నీళ్లను వార బంది లేకుండా ఇవ్వాలని పెనుమల్లి మండల బీజేపీ అధ్యక్షులు బొర్రా నర్సింహారావు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. సాగర్‌నీళ్లను వార బంది వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఒక వారం మధిర జోన్‌కు, ఒక వారం కల్లూరు, పెనుబల్లి మండలాల ఆయకట్టుకు వదలడంతో పెనుబల్లి రాతోని చెరువు ఆయ కట్టు రైతులు పొలాలు ఎండి పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, ఒక ఎకరాకు ఇప్పటికే రూ. 20 వేలు పెట్టుబడి పెట్టి ఉన్నారని, వారబంది కొనసాగిస్తే రైతుల పొలాలు ఎండి పోయే పరిస్థితి ఉందని, అధికారులు స్పందించి వార బంది లేకుండా సాగునీటిని సరఫరా చేస్తే కొంత మేరకు రైతులకు ఉపశమనం దొరుకుతుందని ఆయన అన్నారు. లేని పక్షంలో దశల వారిగా ఆందోళన కార్యక్రమాలు చే పట్టాల్సి ఉంటుందని రైతుల పక్షాన బీజేపి అండగా ఉంటుందని ఆయన తెలిపారు.

## జేవీఆర్ ఓసీలో ఘనంగా మహిళా దినోత్సవం



*సత్తుపల్లి,మార్చి 06, ప్రభాతవార్త:* జేవీఆర్‌ఓసీ లేడిస్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా జేవీఆర్ ఓసీ లేడీస్ క్లబ్ మహిళలకు గెస్ట్‌హౌస్ వద్ద మహిళలకు ఆటలపోటీలు నిర్వహించడం జరిగింది సింగరేణి ఏరియా సేవా అధ్యక్షురాలు జక్కం వాణి రమేష్ పాల్గొని ఆటల పోటీలను ప్రారంభించారు మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో ముందుంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఆటల పోటీలలో గెలుపొందిన మహిళలకు అభినందనలు తెలియజేశారు. అదే పివి నర్సింహారావు సెంటినరీ కాలనీనందు (ఆదివారం) 8 వ తేదీ ఆటల పోటీలు నిర్వహించబడుతాయని ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గెలుపొందిన మహిళలకు ఈనెల 10న రుద్రంపూర్ నందు జరిగే మహిళా దినోత్సవ వేడుకలలో బహుమతులు ప్రధానం చేయబడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సెక్రటరీ మాధవి నారాయణరావు, లేడిస్ క్లబ్ సెక్రటరీ ఇందిరా వెంకటాచారి, దుర్గా ప్రసాద్, చాముండేశ్వరి నర్సింహారావు, దేవదాస్ సీనియర్ పీవో, జేవిఆర్ ఓసీ సీనియర్ పీవో జి . సుధాకర్, సాగర్ సేవా కో ఆర్డినేటర్, మహేష్ మరియు లేడిస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్వామివారి కళ్యాణం

*తల్లాడ, మార్చి 06, ప్రభాతవార్త* తల్లాడలోని రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం మంగళవారం రాత్రి తల్లాడలో ఘనంగా జరిపేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంతో చరిత్ర కలిగిన స్వామి వారి కళ్యాణాన్ని విజయవంతం చేయడం కోసం ఏర్పాట్లు ఘనంగా చేస్తున్నారు. ఉదయం గం. 10.00లకు గోపూజ, సాయంత్రం గం. 5.00లకు కళ్యాణమూర్తుల గ్రామోత్సవం ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు పెరిక నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేశారు.





# అప్పారావు ఆశయాల సాధన కోసం ఉద్యమించాలి: తమ్మినేని



నేలకొండపల్లి, మార్చి 6 ప్రభాతవార్త:
సిపిఎం నాయకుడు చావా అప్పారావు ఆశయాల సాధన కోసం కార్యకర్తలు ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపు నిచ్చారు. ఇటీవల మూటాపురం గ్రామంలో మృతి చెందిన సిపిఎం నాయకుడు చావా అప్పారావు మృతిని పురస్కరించుకుని సోమవారం గ్రామ సిపిఎం శాఖ కార్యదర్శి ఇంటూరి అశోక్ అధ్యక్షతన సంస్మరణసభ జరిగింది. తొలుత స్వర్గీయ చావా అప్పారావు చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సంస్మరణసభలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ చావా అప్పారావు సిపిఎం పార్టీ పట్ల అంకితభావంతో పని చేసారని, నిబద్ధత కల్గిన నాయకుడని ఆయన చెప్పారు. ప్రస్తుతం భారతదేశానికి బిజేపి, ఆర్ఎస్ఎస్ వలన ప్రమాదం పొంచి ఉందని ఆయన చెప్పారు. కేంద్రంలోని బిజేపి ప్రభుత్వ ప్రధానమంత్రి నరేంద్రమోడి క్రమేపి మనుధర్మశాస్త్రాన్ని రాజ్యాంగంగా తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆయన ఆరోపించారు. దేశాన్ని, కులాలు, మతాల పేరిట విభజించే కుట్రలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు కారుచౌకగా అమ్మేస్తోందని ఆయన విమర్శించారు. ఈ పరిస్థితులలో ప్రతి కమ్యునిస్టు కార్యకర్త నిబద్ధతతో పని చేయాని ఆయన చెప్పారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీ నుంచి జనచైతన్య యాత్రలు జరుపనున్నట్లు ఆయన చెప్పారు. బిజేపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పోరాడాలని ఆయన కోరారు. అలాగే, ఇటీవల మూటాపురం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన శ్యామలేటి వెంకటేశ్వరరావు మృతిని పురస్కరించుకుని మృతుడి కుటుంబసభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతినేని సుదర్శనరావు, సిపిఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకుడు పోటు రంగారావు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాదు, బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, టిడిపి జిల్లా నాయకుడు శివయ్య, సిపిఎం సూర్యాపేట జిల్లా కార్యవర్గసభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా నాయకులు బండి రమేష్, బుగ్గవీటి సరళ, మాచర్ల భారతి, బండి పద్మ, మండల బిఆర్ఎస్ నాయకుడు గుదిమళ్ళ మధు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, సిపిఎం మండల నాయకులు ఏలూరి రంగారావు, గుడవర్తి నాగేశ్వరరావు, రచ్చా నర్సింహరావు, కట్టెకోల వెంకన్న, రాసాల కనకయ్య, పెద్దిరాజు నరసయ్య, గుగులోత్ వీరు, బెల్లం లక్ష్మీ, చావా లెనిన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి



నేలకొండపల్లి, మార్చి 6 ప్రభాతవార్త:
మహిళల పై బిజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న ఫాసిస్టు మనువాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాడాలని పివోడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణిపిలుపు నిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి నందు మండల పివోడబ్ల్యూ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సభ నిర్వహించారు. ఈ సభలో పివోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి టి.జాన్సీ మాట్లాడుతూ కేంద్ర బిజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న అశాస్త్రీయ, అమానుష విధానాలను వ్యతిరేకిస్తూ గళం విప్పిన వారందరిని ఆర్ఎస్ఎస్ గుండాలు హత్యలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ప్రభుత్వ ఫాసిస్టు చర్యలను ప్రజా స్వామ్యవాదులు, మహిళలు గళం విప్పి పిడికిలి బిగించి పోరాడాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు గుగులోత్ స్వరూప, శీలం లక్ష్మీ, మమత, నిర్మల, ప్రియాంక, అరుణ, విజయ, ప్రమీల, మణి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లింగమంతుల జాతర



నేలకొండపల్లి, మార్చి 6 ప్రభాతవార్త:
ఆరెగూడెం గ్రామం నందు యాదవుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం లింగమంతుల స్వామి జాతర అత్యంత ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయపద్ధతిలో మహిళలు కోలాటాలు, భేరీలు, గజ్జెల చప్పుళ్ళు, కత్తులు, కటారుల విన్యాసాలు, భక్తుల జయ జయ ద్వానాల నడుమ జాతర వేడుకగా జరిగింది. ఓలింగ, శంబులింగా..అంటూ జనం పెద్ద ఎత్తున జాతరకు తరలి వచ్చారు. రెండేళ్ళ కొకసారి జరిగే జాతరకు భక్తులు తెల్లవారు జాము నుంచే తరలి వచ్చి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ జాతరతో ఊరంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ జాతరలో ఆరెగూడెం గ్రామ సర్పంచ్ దొనకొండ రామకృష్ణ, యాదవ సంఘం కులపెద్దలు చిలకల భూషయ్య, చిలకల వెంకయ్య, గోరెంట్ల నారాయణ, మీగడ లింగరాజు, గోళ్ళ అచ్చాలు, మార్తి సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాక్షేత్రంలో నిలబడతాం

- వచ్చే ఎన్నికల్లో నిలబడి గెలుస్తాం
- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు, వున్నం బ్రహ్మయ్య



ఖమ్మం రూరల్, మార్చి3 ప్రభాతవార్త:
ప్రజాక్షేత్రంలో నిలబడి ప్రజలకోసం పోరాడుతామని, వారి ఆశీస్సులతో వచ్చే ఎన్నికల్లో గెలుపొందుతామని ఖమ్మం రూరల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు బెల్లం వేణు అన్నారు. సోమవారం ఖమ్మం నగరం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సాయిగణేష్ నగర్‌లో పాలేరు నియోజకవర్గ స్థాయి నేతలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ.. పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అనుచత వ్యాఖ్యలు చేయడంతో పాటు ప్రభుత్వ విధానాలపై ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజల పక్షాన ఎవరు నిలబడతారో వారికే ప్రజల మద్దతు ఉంటుందని ఇంతకాలం ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ప్రజల కోసం నిరంతరం పాటుపడుతూ ఉన్నారని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఈరాష్ట్ర ప్రజల కోసం, రాష్ట్ర ప్రయోజనాల కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, అటువంటి వారిపై విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. సీతారామ ప్రాజెక్టు, ఎస్ ఆర్ఎస్పీ ప్రాజెక్టుల ద్వారా రైతాంగానికి సాగునీరు అందించే బృహత్తరమైన కార్యక్రమాన్ని చేపడుతున్నామని, పాలేరు ద్వారా ఈ ప్రాంత రైతాంగానికి సాగునీటిని అందిస్తూ రైతుల మన్ననలను పొందుతున్నామని తెలిపారు. రాజకీయంగా ప్రజలు ఒకసారి అవకాశం కల్పిస్తారని, స్వార్థ రాజకీయాలు చేసేవారిని ప్రజలు ప్రక్కన పెడతారని, అది గమనంలో ఉంచుకోవాలని హితవు పలికారు. ఆత్మీయ సమ్మేళనంలో ఆరోపించిన అంశాలకు తగిన సమాధానం వచ్చే ఎన్నికల్లోనే చెబుతామనిన్నారు. వున్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ..సొంత ఎజెండాతో శ్రీనివాసరెడ్డి ఆరోపణలు చేయడం మంచిది కాదని, ఎమ్మెల్సీ తాతా మధుపై స్వర్ణకుమారి విమర్శలు చేయ డం సరైంది కాదని,వారు విజ్ఞతతో వ్యవహరిస్తే మంచిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎంపీపీ బెల్లం ఉమా వేణుగోపాల్, ఖమ్మం రూరల్ జెడ్పీటీసీ వర ప్రసాద్, ఇంటూరి శేఖర్, తిరుమలాయపాలెం ఎంపీపీ బోడ మంగీలాల్, వైస్ ఎంపీపీ వంశీకృష్ణ, మరికంటి ధనలక్ష్మీ, శ్రీను, బాసబోయిన వీరన్న,సర్పంచ్ సుదర్శన్ పాల్గొన్నారు.

## పంచాయతీ సెక్రటరీ వేతనాలు వెంటనే చెల్లించాలి

తిరుమలాయపాలెం, మార్చి 6, ప్రభాతవార్త :
రాష్ట్ర వ్యాప్తంగా పంచాయితీ సెక్రటరీ మొదట్లో వీరికి 15వేలు వేతనాలు మాత్రమే ప్రభుత్వం ఇచ్చింది. ఆ తర్వాత గ్రామ పంచాయితీలలో వీరు చేస్తున్న కృష్టిని గమనించి జూనియర్ పంచాయితీ సెక్రటరీలను అంభినందించడమే కాకుండా విరిజీతాలు రూ. 15వేలు నుండి రూ. 28వేల మేరకు ప్రభుత్వం పెంచింది. పంచాయితీల అభివృద్ధి లో ముఖ్యపాత్ర పోషిస్తున్న సెక్రటరీ వేతనాలు సుమారు 2నెలల నుండి చెల్లించకపోవడంతో సెక్రటరీ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ప్రతి నెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని సెక్రటరీలు కోరారు.




## జన చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయండి



ఖమ్మం రూరల్, మార్చి 6, ప్రభాతవార్త :
. బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలను వ్యతిరేకిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్న జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ సోమవారం కోరారు. ఈ సందర్బంగా మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్‌లో సీపీఎం ఖమ్మం రూరల్ మండల కమిటీ సమావేశం కారుమంచి గురవయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ.... కులాల, మతాల మధ్య వైషమ్యాలు సృష్టించి ప్రజలను రెచ్చగొడుతూ విభజించి పాలిస్తున్న బీజేపీ విధానాలను ప్రజలకు తెలిపేందుకు, ప్రజలను చైతన్య పరచాలనే ఉద్దేశ్యంతో ఈ బస్సు యాత్రను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ యాత్ర ం ఈనెల 23న మండలంలోని ఎం వెంకటయ్యపాలెం గ్రామానికి విచ్చేస్తుందని అక్కడ జరిగే బహిరంగ సభకు పార్టీ శ్రేణులు ప్రజాస్వామి కవాదులు, కవులు, కళాకారులు, అభ్యుదయవాదులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సీపీఎం మండల కార్యదర్శి సంద్ర ప్రకసాద్, జిల్లా కమిటీ సభ్యులు ఉరడీ సుదర్శన్‌రెడ్డిలు మాట్లాడుతూ.... బీజేపీ ప్రభుత్వం పేదల పొట్ట కొట్టి.... పెద్దల జేబులు నింపేందుకు శాయశక్తులా కృషి చేస్తుందన్నారు. సిలిండర్‌పై రూ. 50లు ధర పెంచడం హేయమైన చర్య అన్నారు. బీజేపీ అధికారం చేపట్టాక దేశంలో పేదల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు నందిగామ కృష్ణ, యామిని, ఉపేందర్, పెండ్యాల సుమతి, వై ప్రసాదరావు, భూక్యా నాగేశ్వరరావు, వడ్లమూడి నాగేశ్వరరావు, రామయ్య, గాయత్రి, రంజాన్‌పాషా, తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బాలికల హాస్టల్ చొరబడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

ముదిగొండ,మార్చి 6, ప్రభాతవార్త :



మండల వరిధిలోని న్యూలక్ష్మీపురం గ్రామంలో ఉన్న కేజీబీవీ బాలికల హాస్టల్లో అదివారం రాత్రి చోరబడిన గుర్తు తెలియని వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ముదిగొండ పోలీస్ స్టేషన్లో కేజీబీవీ హాస్టల్ స్పెషల్ ఆఫీసర్ ఇందిర సోమవారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో తెలిపిన వివరాలు ప్రకారం ఆదివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో విద్యార్థినిలు నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి హాస్టల్ గోడ దూకి హాస్టల్ లోకి ప్రవేశించి వరండలో తిరుగుతుండగా అ కదలికలకు మేలుకువ వచ్చిన కొంతమంది బాలికలు, హాస్టల్ వార్డెన్లు ఆ వ్యక్తిని గమనిస్తుండగానే, అంతలోనే గుర్తు తెలియని వ్యక్తి బాలికల రూములు తలుపులను గట్టిగా కొట్టటంతో హాస్టల్లో నిద్రిస్తున్న విద్యార్థినిలు, వార్డెన్లు ఒక సారిగా భయభ్రాంతులకు గురై గట్టిగా కేకలు వేయడంతో ఆ వ్యక్తి పారిపోయినట్లు తెలిపారు. మరలా కొద్దిసేపు తరువాత కూడా హాస్టల్ సమీప ప్రదేశంతోనే తిరుగుతున్నట్లు గుర్తించిన హాస్టల్ వార్డెన్లు స్పెషల్ ఆఫీసర్ ఇందిరాకు తెలిపారు. కొంతమంది విద్యార్థులు సదర వ్యక్తులను చూస్తే గుర్తుపట్టగలము అని చెప్పటంతో వెంటనే ఫిర్యాదు చేశమని అమె తెలిపారు. తక్షణమే ఆ వ్యక్తిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ప్రతి రోజు కేజీబీవీ బాలిక హాస్టల్ వైపు పెట్రోలింగ్ వెహికల్ పంపాలని యస్ఐ నాగరాజును కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఇందిర కోరారు. దీని వల్లన అకాతాయి వ్యక్తుల నుంచి రక్షణగా ఉంటుందని, బాలికలకు కూడా ధైర్యంగా ఉంటుంది. దీనికి వెంటనే స్పందించిన యస్ఐ నాగరాజు కేజీబీవీ బాలికల హాస్టల్ వైపు తప్పనిసరిగద పెట్రోలింగ్ వెహికల్ పంపిస్తామని ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా యస్ఐ నాగరాజుకు ఇందిర కేజీబీవీ హాస్టల్ సిబ్బంది, విద్యార్థినులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరోగ్య మహిళా కేంద్రాలతో ఎంతో ఉపయోగం

**- జిల్లాలో ఎర్రగుంట, పర్ణశాల, పెనగడప, ఎంపీ బంజర, కొమరారం పీహెచ్‌సీల్లో ఏర్పాటు**
**- టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్**






కొత్తగూడెం, మార్చి 6 – ప్రభాతవార్త: మహిళల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ఆరోగ్య మహిళా కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. మహిళా ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు, సీపీఆర్ నిర్వహణపై సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ మార్గదర్శకాల 8వ తేదీన మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు 8 రకాల అనారోగ్య సమస్యలకు ఉచిత వైద్యం అందించేందుకు జిల్లాలోని ఎర్రగుంట, పర్ణశాల, పెనగడప, ఎంపీబంజర, కొమరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య మహిళా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్య కేంద్రాల్లో ప్రతి మంగళవారం మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, ఇతర సాధారణ పరీక్షలు, ఓరల్, సర్వైకల్, రొమ్ము క్యాన్సర్ల స్క్రీనింగ్, థైరాయిడ్, సూక్ష్మ పోషక లోపాలు, అయోడిన్, ఫోలిక్ యాసిడ్, ఐరన్ లోపం, విటమిన్ బీ12, విటమిన్ డీ పరీక్షలు, చికిత్స, ఉచిత మందులు, మూత్ర కోశ ఇన్‌ఫెక్షన్లు, పెల్విక్ ఇన్ ఫ్లమేటరీ వ్యాధుల పరీక్షలు, మెనోపాజ్‌కు సంబంధించిన పరీక్షలు, అవసరమైన వారికి హార్మోన్ రీ ప్లేస్‌మెంట్ థెరపీ, కౌనిసలింగ్, నెలసరి సమయంలో వచ్చే సమస్యలు, సంతాన సమస్యలపై పరీక్షలు, అవసరమైన వారికి స్క్రీనింగ్, సెక్స్ సంబంధిత అంటువ్యాధుల పరీక్షలు, అవగాహన, బరువు నియంత్రణ, యోగా వ్యాయామంపై వైద్య సేవలు అందజేయనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో శిరీష, డీపీవో రమాకాంత్, ఆస్పత్రుల సమన్వయ అధికారి రమాకాంత్, ఆర్డీవోలు స్వర్ణలత, రత్నకల్యాణి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## రేషన్ షాపులను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

ఖమ్మం, మార్చి6 ప్రభాతవార్త: రఘునాథపాలెం మండలం వి.వి.పాలెం, కొణిజర్ల మండలం తనికెళ్లలోని రేషన్ షాపులను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రేషన్ షాపుల్లో నిల్వలు, పంపిణీ, ప్రారంభ నిల్వల వివరాలను పరిశీలించారు. రేషన్ కొరకు వచ్చిన వినియోగదారులతో మాట్లాడుతూ.. సమయానికి రేషన్ అందుతున్నది లేనిది, తూకం సక్రమంగా ఉంటున్నది లేనిది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంపిణీ ప్రక్రియలో ఏమైనా సమస్యలు ఉన్నాయో తెలుసుకున్నారు. నిల్వ వివరాలు అందించే రేషన్ ఉచితంగా అందిస్తున్నది పట్టికలో పొందుపర్చి వినియోగదారుకు కనిపించేలా స్పష్టంగా బోర్డులో ప్రదర్శించాలని చౌక దుకాణాల డీలర్లను ఆదేశించారు. అదేవిధంగా రేషన్ పంపిణీలో పారదర్శకంగా ఉండేందుకు ఆను లబ్ధిదారుడు స్వయంగా వచ్చి రేషన్ తీసుకునే విధానం ద్వారా పంపిణీ ప్రక్రియ జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సోములు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో ఆడ, మగ ఇద్దరూ సమానమే

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాసరావు**

ఖమ్మం, మార్చి6 ప్రభాతవార్త: ప్రకృతిలో ఆడమగ ఇద్దరూ సమానమేనని అయితే ఈ సమానత్వం కుటుంబం నుంచే ప్రారంభం కావాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి టి. శ్రీనివాసరావు అన్నారు. సోమవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పుట్టకోట లోని కస్తూర్బా పాఠశాలలో నిర్వహించిన మహిళా న్యాయ చైతన్య సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆడమగ అనే భేదం చట్టపరంగా లేదని, అందరూ సమానులేనని అన్నారు. విద్యార్థి దశనుంచే ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని దాన్ని సాధించడానికి కృషి చేయాలని ఉద్బోధించారు. పేదరికం మనిషిని బాధ పెట్టకూడదని, ఉన్న దాంట్లో సంతృప్తి చెంది ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. సమాజంలో జీవించేటప్పుడు ఎవ్వరూ ఇతరుల వస్తువులను కానీ ధనాన్ని కానీ ఆశించవద్దని నిజాయితీగా నిలబడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా విద్యాభ్యాస దశలో విద్యార్థులు మానసిక, శారీరక ఆరోగ్యంపై దృష్టి సారించాలని అన్నారు. పిల్లలంతా తల్లిదండ్రుల మాట విధిగా వినాలని, వారిని మొదటి గురువులుగా భావించాలని తెలిపారు. ఈ సదస్సులో న్యాయమూర్తి వరకట్న నిషేధ చట్టం, భ్రూణ హత్యల నిషేధ చట్టం, అవినీతి నిరోధక చట్టం తదితర వాటి గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయసేవా సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ అబ్దుల్ జావేద్ పాషా, కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన దర్బారులో సమస్యలపై పరిష్కరించాలని దరఖాస్తుల వెల్లువ

**-తక్షణ పరిష్కారం కొరకు ఆదేశించిన పీవో**



భద్రాచలం, ప్రభాతవార్త : ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించిన వివిధ గిరిజ గ్రామాల నుండి గిరిజన దర్బార్‌కు వచ్చిన ఆదివాసీ గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించారు. తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని అన్నారు. ఎక్కువ శాతం అర్జీలు భూ సమస్యలు అందే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు. ఎక్కువ శాతం అర్జీలు భూ సమస్యలు భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, పోడు భూముల పట్టాల కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనాధారం పెంపొందించుకోవడానికి, బ్యాంకు ద్వారా సబ్సిడీ రుణాలు ఇప్పించుట కొరకు, చేపల సొసైటీ ఏర్పాటు చేసుకుని జీవనోపాధి పెంపొందించుట కొరకు, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగాలు పొందడానికి వృత్తి శిక్షణలు ఇప్పించుట కొరకు, సీఎం గిరి వికాసం ద్వారా సబ్సిడీపై రుణాలు అందించుట కొరకు, ట్రైకార్ ద్వారా బోరు బావి, కరెంటు, మోటార్లు ఇప్పించుట కొరకు, సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని తాము జీవించడమే కాక పదిమందికి ఉపాధి కల్పించడానికి సబ్సిడీ ద్వారా రుణాలు ఇప్పించుట కొరకు, అలాగే కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్లు రుణాల కొరకు, వ్యవసాయ భూములలో కరెంట్ లైన్ ఇప్పించుట కొరకు, స్వయం ఉపాధికి సంబంధించిన రుణాల కొరకు, గిరిజన రైతుబంధు ఇప్పించుట కొరకు, దీర్ఘకాల వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, గిరిజనులు అర్జీలు సమర్పించారని ఆయన అన్నారు. గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టే రుణాల అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ(జనరల్) డేవిడ్‌రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, ఈఈ ట్రైబల్‌వెల్ఫేర్ తానాజీ, ఎస్ఓ సురేష్‌బాబు, డిటిఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, హెచ్ఇవో దుర్గయ్య, ఏపీఓ(పవర్) మునీర్ పాషా, డిఎస్ఓ ప్రభాకర్‌రావు, జేడీఎం హరికృష్ణ, ఎన్‌డిసి విభాగం వెంకటేశ్వర్లు, బాలమల్లు, ఓఎస్‌డి(ఇసుక) రాజాచార్యులు, ఇంజనీరింగ్ విభాగం నాగభూషణం, ప్రేమ్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి మహిళా సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాద్రి మహిళా సంరక్షణ సమితి వారి ఆధ్వర్యంలో ఆది, సోమవారాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. భద్రాచలంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాలులో భద్రాద్రి మహిళా సమితి అధ్యక్షురాలు నండూరి అనురాధ ఆధ్వర్యంలో ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి నీలిమ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న గిరిజన కార్పొరేషన్ డీఎం వాణి మాట్లాడుతూ .. నేడు మహిళలు అన్ని రంగాలలో పురుషులకు కన్నా ధీటుగా రాణిస్తున్నారని, అయినా అనేక చోట్ల మహిళలు వివక్షకు లోనవుతున్నారని అన్నారు. మహిళా సంరక్షణ కొరకు ప్రభుత్వాలు అనేక చట్టాలను రూపొందించిన ఆచరణలో అనేక చోట్ల విఫలం అవుతున్నాయని రేపటి మహిళా దినోత్సవ రోజు నుండి అయినా ప్రభుత్వాలు మహిళలకు కోసం ఏర్పాటు చేసిన చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని కోరారు. అదేవిధంగా సమితి అధ్యక్షురాలు అనురాధ మాట్లాడుతూ .. మహిళలు అన్ని రంగాలలో ముందుండి ఆత్మీయతకు, అనురాగానికి, అనుకోవకు లోబడి నడుచుకుంటున్నారని అదేవిధంగా ఎటువంటి సమస్యలను ఎదుర్కోవడానికైనా మనోధైర్యంతో ముందుకు సాగాలని అన్నారు. మహిళలు లేనిదే జననం లేదు .. జగతి లేదని .. అంతటి విలువ గల అపురూపమైన స్త్రీ శక్తికి అపురూపమైన బహుమతిగా ప్రభుత్వాలు కల్పించిన రేపటి రోజును మహిళా దినోత్సవంగా జరుపుకోవడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు డా.స్పందన, పబ్లిక్ ప్రాసిక్యూటర్ దుర్గాభాయ్, న్యాయవాది సంకా నర్మద,మల్లిక, రమ, త్రివేణి, మంజుల పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే ఫిర్యాదులపై విచారణ చేపట్టాలి

**పోలీస్ కమిషనర్ విష్ణు యస్ వారియర్**



ఖమ్మం కార్పొరేషన్, మార్చి 6, ప్రభాతవార్త : ఫిర్యాదులపై విచారణ చేపట్టి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్ వారియర్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ సందర్భంగా వివిధ సమస్యల పై వచ్చిన ఫిర్యాదులపై సిపి స్వీకరించి పరిశీలించి బాధితులతో మాట్లాడారు. బాధితుల ఫిర్యాదులపై తక్షణ చర్యల నిమిత్తం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం వచ్చిన ఫిర్యాదులలో భూ వివాదాలు, కుటుంబ తగాదాలకు, ఇతర ఫిర్యాదులు వరకు వచ్చాయి. ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.